


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 30 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 96 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### మహాటీవీపై దాడి ఘటన..గెల్లు శ్రీనివాస్ సహా 12 మంది అరెస్టు



## ఇచ్చిన హామీ మేరకు పసుపు బోర్డును

# ఏర్పాటు చేశాం

**కార్యాలయ ప్రారంభోత్సవ సమావేశంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా**

**అంతర్జాతీయ స్థాయిలో పసుపు పంట ఎగుమతులు జరిగేలా కృషి చేస్తామని వెల్లడి**

**పాల్గొన్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్**

**హాజరైన రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క**





**నిజామాబాద్ జూన్ 29:**

తెలంగాణ ప్రాంత పసుపు రైతులకు చేసిన వాగ్దానం మేరకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసిందని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అధిక విస్తీర్ణంలో పసుపు పండించే నిజామాబాద్ జిల్లాలో బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు, ఇదే జిల్లాకు చెందిన రైతు బిడ్డ పల్లె గంగారెడ్డిని బోర్డు చైర్మన్ గా నియమించామని గుర్తు చేశారు. నిజామాబాద్ లో నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదివారం అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వ రరావు, ధనసరి అనసూయ సీతక్క, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పసుపు బోర్డు వైస్ చైర్మన్ భవాని,

## వివాహ హామీలపై హైకోర్టు

# సంచలన తీర్పు !



**హైదరాబాద్ జూన్ 29:**
తెలంగాణ హైకోర్టు వివాహ హామీలపై ఒక సంచలనాత్మక తీర్పు ఇచ్చింది. పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చి, తరువాత ఆ హామీని నెరవేర్చకపోవడాన్ని నేరంగా పరిగణించలేమని కోర్టు స్పష్టం చేసింది. పెళ్లి చేసుకుంటానని హామీ ఇవ్వడం, ఆ తరువాత ఆ హామీని నెరవేర్చకపోవడం మోసం కావచ్చు కానీ%ో% అది నేరంగా పరిగణించదగిన మోసం (క్రిమినల్ చెటింగ్) కిందకు రాదు అని హైకోర్టు తెలిపింది.

హైదరాబాద్‌కు చెందిన కర్మన్‌ఘాట్ నివాసి రాజాపురం జీవన్ రెడ్డిపై (కరకల్ల పద్మినీరెడ్డి అనే మహిళ ఫిర్యాదు చేయగా) 2019లో మోసం కేసు నమోదైంది. జీవన్ రెడ్డి తన తల్లిదండ్రుల అనుమతితో ఆమెను వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చి, ఆ తర్వాత మాట తప్పాడనే ఆరోపణపై కేసు నమోదైంది.

## భద్రాచలం ఆదివాసీ మహిళలకు ప్రధాని

# మోదీ ప్రశంసలు



న్యూ ఢిల్లీ, : భద్రాచలం జిల్లాకు చెందిన ఆదివాసీ మహిళలపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. భద్రాచలం ఆదివాసి మహిళలు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరిట బిస్కెట్లు తయారు చేస్తున్నారని, ఆ బిస్కెట్‌లు హైదరాబాద్ నుంచి లండన్‌కు కూడా ఎగుమతి అవుతున్నాయని ప్రధాని వెల్లడించారు.

## ఎయిర్ ఇండియా విమాన ఘటనలో

# కుట్ర కోణం..?

### విదేశాలకు బ్లాక్‌బాక్స్ పంపబోమన్న కేంద్రం!

గుజరాత్ : రాజధాని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై దర్యాప్తులో కుట్ర కోణం తెరపైకి రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. విమాన ప్రమాదం వెనుక వెనుక కుట్రకోణం ఉండే అవకాశాలున్నట్టు వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. కుట్ర కోణంపై కూడా దృష్టి సారించినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహెూల్ వెల్లడించారు. ఈ కేసు దర్యాప్తును ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో చేపట్టిందని, అన్ని కోణాల్లోనూ విచారణ జరుపుతోందని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు బ్లాక్ బాక్స్‌ను డేటా విశ్లేషణ కోసం విదేశాలకు పంపుతారనే వార్తలపై కూడా కేంద్ర మంత్రి క్లారిటీ ఇచ్చారు. విదేశాలకు పంపే ప్రసక్తి లేదని, భారత్‌లోనే బ్లాక్ బాక్స్ డేటా విశ్లేషణ జరుగుతుందన్నారు. రెండు ఇంజన్లు ఒక్కసారిగా ఆగిపోవడం అత్యంత అరుదైన ఘటన అని తెలిపారు. ఇంజిన్ ఫెయిల్యూర్,



# జూరాలకు వరద ఉధృతి



గద్వాల, : ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో జూరాల ప్రాజెక్టుకు వరద పోటు పెరిగింది. ఆదివారం సాయంత్రం 6 గంటల వరకూ ప్రాజెక్టులోకి 1.50 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చిందని అధికారులు వెల్లడించారు. దీంతో అప్రమత్తమైన జూరాల ప్రాజెక్టు అధికారులు 12 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.ప్రస్తుతం స్పిల్‌వే ద్వారా 1,16,424 క్యూసెక్కులు, పవర్ హౌస్ ద్వారా 25,785 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ఇతర డిమాండ్లను కలుపుకుని మొత్తం 1,43,656 క్యూసెక్కుల వరదనీరు ప్రాజెక్టు నుంచి బయటకు వెళ్తోంది.(భీమా లిఫ్ట్- కు 650 క్యూసెక్కులు, కొయిలసాగర్ లిఫ్ట్‌కు 315 క్యూసెక్కులు,

## పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జుల నియామకం..



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణ చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పార్టీ బలోపేతానికి భాగంగా, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక నిర్ణయం తీసుకున్నారు.

## రండి.. తెలంగాణలో

# ఆవిష్కరించండి

**'మేకిన్ ఇండియా' కాదు.. 'ఇన్వెంట్ ఇన్ తెలంగాణ' ..**

**ఇదే మా నినాదం.. ప్రణాళికాబద్ధంగా అడుగులు**

**పరిశ్రమలు పోతున్నాయని కొందరు విషప్రచారం చేస్తున్నారు**

**3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం**

**ఐఐటీఈఎక్స్ ముగింపు వేడుకల్లో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**



# ఇచ్చిన హామీ మేరకు పసుపు బోర్డును ఏర్పాటు చేశాం

ఇతర ఉన్నతాధికారులు, కార్పొరేషన్ల చైర్మన్లు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవ సంరంభంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా బస్వా గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, పసుపు బోర్డు కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసే అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానని హర్షం వెలిబుచ్చారు. ఆహార పదార్థాలలోనే కాకుండా, శుభ కార్యాలలో, ఔషధ తయారీలలో విరివిగా వినియోగించే పసుపు పంటను నిజామాబాద్ జిల్లా రైతాంగం అధికంగా సాగు చేస్తోందని, అందుకే ఈ ప్రాంత రైతుల ఆకాంక్షను గౌరవిస్తూ ప్రధాని మోదీ నిజామాబాద్ లో పసుపు బోర్డును నెలకొల్పారని అన్నారు. నిజానికి 2023 లోనే బోర్డు ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, ఈ ఏడాది ఆరంభంలో కేంద్రం పసుపు బోర్డు ప్రకటన చేసిందని, ఇప్పుడు బోర్డు కార్యాలయాన్ని కూడా ప్రారంభించిందని అమిత్ షా వెల్లడించారు. పసుపు సాగు ద్వారా యావత్ దేశంలోని ప్రజలందరికీ ఆరోగ్యాన్ని పంచుతూ, దేశ సమృద్ధికి పాటుపడుతున్న పసుపు రైతులకు అండగా నిలవాలని సంకల్పంతోనే కేంద్రం బోర్డును ఏర్పాటు చేసిందన్నారు. దేశంలోనే అత్యధికంగా నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల్, కామారెడ్డి జిల్లాలలో పసుపు పంట సాగు చేస్తున్నారని అమిత్ షా గుర్తు చేశారు. అనేక దశాబ్దాలుగా ఈ పంట పండిస్తున్నప్పటికీ పసుపు రైతులకు జాతీయ అంతర్జాతీయ మార్కెట్ కు అనుగుణంగా లాభాలు సమకూరడం లేదని అన్నారు. ప్రస్తుతం బోర్డు ఏర్పాటు వల్ల పసుపు రైతులకు ఇప్పుడు అందుతున్న మద్దతు ధర కంటే రానున్న రెండు మూడు సంవత్సరాల కాలంలోనే క్వింటాలుకు అదనంగా కనీసం రూ. 7000 వరకు ఎక్కువ ధర లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు ద్వారా రైతులకు నాణ్యమైన పంటను సాగు చేసేలా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు మార్కెటింగ్, ఎగుమతులు, బ్రాండింగ్ వంటి వాటిని మెరుగుపరచడం జరుగుతుందని, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు. 2030 వరకు అంతర్జాతీయ స్థాయిలో ఒక మిలియన్ డాలర్ల విలువ చేసే పసుపు ఉత్పత్తులను ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అమిత్ షా వెల్లడించారు. అంతర్జాతీయ ఎగుమతుల వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ కో-ఆపరేటివ్ ఎక్స్ పోర్ట్ లిమిటెడ్, ఆర్గానిక్ పంటను ప్రోత్సహించేందుకు భారత్ ఆర్గానిక్ కో-ఆపరేటివ్ ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ సంస్థలను నెలకొల్పిందని గుర్తు చేశారు. ఈ ప్రాంత పసుపు రైతులకు మరింత మేలు చేకూరేలా ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ సంస్థల శాఖలను నిజామాబాద్ లో కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

పసుపు రైతుల కల నెరవేర్చిన కేంద్రానికి ధన్యవాదాలు

రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలంగాణ ప్రాంత పసుపు రైతుల చిరకాల వాంఛను గుర్తించి పసుపు బోర్డును ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. అత్యధిక విస్తీర్ణంలో పసుపు సాగు చేసే నిజామాబాద్ జిల్లాలో బోర్డును నెలకొల్పడం వల్ల ఈ ప్రాంత రైతుల పోరాటం ఫలించినట్లయ్యిందని అన్నారు. జాతీయ పసుపు బోర్డుతో నిజామాబాద్ జిల్లా ప్రతిష్ట మరింతగా ఇనుమడిస్తుందని, పసుపు రైతులకు ఇతోధికంగా మేలు జరుగుతుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ బోర్డు ఏర్పాటు పసుపు పంట ఎగుమతులు, ఆధునాతన సాగు విధానాలు, యాంత్రీకరణ, సరికొత్త పరిశోధనలు, మెరుగైన మార్కెటింగ్ వంటి వసతులతో పసుపు రైతులకు ప్రయోజనం కలిగేలా కేంద్రం పూర్తిస్థాయిలో బోర్డు ద్వారా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు తెలంగాణ రైతాంగానికి కావాల్సిన సహాయ సహకారాలను కేంద్రం అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమమే పరమావధిగా పాలన సాగిస్తోందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ రైతాంగ ప్రయోజనాల కోసం ఏడాది కాలంలోనే తమ ప్రభుత్వం రూ. లక్ష కోట్ల వరకు వెచ్చించిందని వెల్లడించారు. అంతకుముందు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి స్వాగతోపన్యాసం చేశారు. పసుపు బోర్డును ఏర్పాటు చేస్తూ, నిజామాబాద్ లో నెలకొల్పిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి పసుపు రైతుల పక్షాన ధన్యవాదాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఆదివాసీ మహిళలకు ప్రధాని మోదీ ప్రశంసలు

ప్రధాని మోదీ ఈ విషయాన్ని ఆదివారం ప్రసారమైన తన మన్ కీ బాత్‌లో గుర్తుచేశారు. ఈ మహిళలే మూడు నెలల్లో 40 వేల శానిటరీ నాప్కిన్‌లను తయారు చేసి విక్రయించారని చెప్పారు. వారుని తాను అభినందిస్తున్నానని అన్నారు. 50 ఏళ్ల క్రితం దేశంలో ఎమర్జెన్సీ విధించిన వాళ్లు రాజ్యాంగాన్ని హత్య చేయడంతోపాటు న్యాయ విభాగాన్ని బానిసగా మార్చుకోవాలనుకున్నారని ప్రధాని మోదీ విమర్శించారు. నాడు జార్జిఫెర్నాండెజ్‌ను సంకెళ్లతో బంధించారన్నారు. కానీ భారత ప్రజలు శక్తిమంతమైన వారు కావడంతో ఎమర్జెన్సీ తొలగిపోయిందని చెప్పారు. దానిని విధించినవారు ఓడిపోయారని గుర్తుచేశారు.

పరిమిత వనరులతోనే సాధన..

మొరార్జీ దేశాయ్, వాజ్‌పేయి, బాబూ జగ్జీవన్ రామ్ లాంటి నేతల ప్రసంగాలను మోదీ వినిపించారు. ఎమర్జెన్సీపై పోరాడిన వారిని కచ్చితంగా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఫుట్‌బాల్ ఆటగాళ్లకు కేంద్రంగా బోడోల్యాండ్ మారిందని అభినందించారు. వారు పరిమిత వనరులతోనే సాధన చేసి అద్భుతంగా రాణిస్తున్నారని అన్నారు. దేశంలోని చిన్నారులకు వారు ఆదర్శంగా మారారని కొనియాడారు. ఫిట్‌నెస్ కాపాడుకోవడానికి, ఊబకాయం తగ్గించుకోవడానికి ఆహారంలో నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించుకోవాలని సూచించారు. అదేవిధంగా మేఘాలయ ఎరీసిల్క్‌కు జీఐ ట్యాగ్ లభించిందని చెప్పారు. పురుగులను చంపకుండా వస్త్రాన్ని తయారు చేయడం దాని ప్రత్యేకతని తెలిపారు. భారత్ ట్రకోమా రహిత దేశంగా మారిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన విషయాన్ని ప్రధాని గుర్తుచేశారు. అదేవిధంగా యోగా డే గురించి కూడా ఆయన ప్రస్తావించారు. యోగాలో డే లో లక్షలమంది పాల్గొన్నారని చెప్పారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లాలో బౌద్ధ క్షేత్రాలకు విదేశాల్లో అత్యంత ప్రాధాన్యం ఉందని చెప్పారు. అందరూ తమతమ ప్రాంతాల్లోని బౌద్ధ క్షేత్రాలను ఒక్కసారైనా సందర్శించాలని సూచించారు. అదేవిధంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుభాంశు శుక్లాకు ప్రధాని అభినందనలు తెలిపారు

# రండి.. తెలంగాణలో ఆవిష్కరించండి

హైదరాబాద్, జూన్ 29: 'మేకిన్ ఇండియా' (భారత్‌లో తయారీ) కాదు.. 'ఇన్వెంట్ ఇన్ తెలంగాణ' (తెలంగాణలో ఆవిష్కరించండి) అన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ నినాదం, లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణను 'ఇన్నోవేషన్ హబ్'గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆదివారం హైటెక్స్‌లో తెలంగాణ చాంబర్స్ ఆఫ్ ఆప్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఎఫ్‌టీసీసీఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పో (ఐఐటీఈఎక్స్)- 2025' ముగింపు వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో తెలంగాణ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) కంపౌండ్ మంత్లీ గ్రోత్ రేటు(సీఎంజీఆర్) 2.9 శాతంగా ఉండగా, జాతీయ సగటు 0.52 శాతం మాత్రమేనన్నారు. జాతీయ సగటుతో పోలిస్తే తెలంగాణలో ఆరు రెట్లు అధికంగా నమోదైందన్నారు. 2024-25లో రాష్ట్ర పారిశ్రామిక ఉత్పత్తులు, సేవల విలువ (జీఎస్‌వీఏ) రూ.2.77 లక్షల కోట్లకు చేరిందని, ఇంధన వినియోగంలో 15.6 శాతం, జీఎస్టీ వసూళ్లలో 9.8 శాతం, పేరోల్ ఎన్‌రోల్‌మెంట్స్‌లో 13.9 శాతం వృద్ధి రేటు నమోదైందని తెలిపారు. తెలంగాణ నుంచి పరిశ్రమలు తరలిపోతున్నాయంటూ కొందరూ విషప్రచారం చేస్తున్నారని శ్రీధర్ బాబు మండిపడ్డారు. 'ఏడాదిన్నర కాలంలోనే రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తెలంగాణకు తీసుకొచ్చాం. ఒక్క లైఫ్ సైన్సెస్ రంగంలోనే రూ.40 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. కొత్తగా 150 కొత్త ప్రాజెక్టులు మొదలయ్యాయి. 51 వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో 1.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయ'ని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, లైఫ్ సైన్సెస్ సిటీ, గ్రీన్ ఇండస్ట్రియల్ కారిడార్లు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఓఆర్ఆర్ లోపల టెక్నాలజీ, సర్వీసెస్ జోన్, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య తయారీ జోన్, ఆర్ఆర్ఆర్ బయట వ్యవసాయ, గ్రామీణ ఇన్నోవేషన్ జోన్ ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. తాము అయిదేళ్ల కోసం ప్రణాళికలు రూపొందించడం లేదని. రాబోయే తరాల కోసం ఆలోచిస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుని, ఆ దిశగా అడుగులు వేస్తున్నాం. గత 18 నెలల్లో కొత్తగా 15 వేల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎసఎంఈలు) ప్రారంభమయ్యాయన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఎంఎసఎంఈ పార్కులను అభివృద్ధి చేస్తున్నామని, వాటిలో మహిళలు, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఉత్తమ పారిశ్రామికవేత్తలకు మంత్రి పురస్కారాలు అందించారు. ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు సురేష్ కుమార్ సింఘాల్, సీనియర్ ఉపాధ్యక్షుడు ఆర్. రవికుమార్, ఉపాధ్యక్షుడు కేకే మహేశ్వరి, ఐఐటీఈఎక్స్ 2025 కన్వీనర్ విమలేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

*%హాదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి*

# ఏప్రిల్ 1 నుంచి జనగణన

### 2 దశల్లో నిర్వహణ.. తొలి దశలో ఇళ్లు, ఆస్తుల లెక్క.. రెండో దశలో జనాభా, కుల గణన

### 36 ప్రశ్నలతో సమాచార సేకరణ

### రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సీఎస్ లకు సెన్సస్ కమిషనర్ లేఖ

న్యూఢిల్లీ, జూన్ 29: దేశంలో జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. దీనిని రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలిదశలో ఇళ్ల జాబితా, వాటి స్థితి, ఆస్తులు, సౌకర్యాలు వంటి వివరాలను సేకరిస్తారు. మలి దశలో జనాభా లెక్కలతో పాటు వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులు, సంస్కృతి, సంప్రదాయాలు సహా ఇతర వివరాలను సేకరిస్తారు. తొలిదశ 2026, ఏప్రిల్ 1న ప్రారంభం కానుండగా, రెండో దశ 2027, ఫిబ్రవరి 1న మొదలవనుంది. తొలిదశకు ముందే సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్ల నియామకంతోపాటు వారికి పని కేటాయింపు ప్రక్రియ కూడా పూర్తి చేయనున్నారు. ఈ మేరకు జన గణన విభాగం కమిషనర్, రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ పేర్కొన్నారు. ఆయా వివరాలతో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు లేఖ రాశారు. ఈ ప్రక్రియకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు సహకరించాలని కోరారు. జన గణనతోపాటే కుల గణను కూడా చేపట్టనున్నట్టు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో దానిని కూడా మలిదశలో చేపట్టనున్నారు. కాగా, దేశంలో జనగణన చేపట్టడం ఇది 16వ సారి అయితే, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చేపడుతున్న 8వ జనగణనగా మృత్యుంజయ్ కుమార్ పేర్కొన్నారు. మొత్తం ప్రక్రియను మొబైల్ అప్లికేషన్ ద్వారా డిజిటల్ విధానంలో చేపట్టనున్నారు.

*%హాదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి*

అదేవిధంగా ప్రజలకు స్వీయ గణన సదుపాయం కూడా అందుబాటులో ఉండనుంది. మొత్తం డేటాకు పటిష్ఠమైన భద్రత కల్పిస్తారు. ఇక, జన గణన, వ్యక్తిగత విషయాల్లో ఫోన్లు, ఇంటర్నెట్, వాహనాలు, రేడియో, టీవీ, ట్రానిస్టర్ వంటి ప్రశ్నలు అడిగి వివరాలు సేకరించనున్నారు. తృణధాన్యాల వినియోగం, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం, వృధానీటి నిర్వహణ, వంటగది సదుపాయం, వంటకు వినియోగించే గ్యాస్ ఎల్పీజీనా, పీఎన్‌జీనా వంటి వాటి వివరాలను కూడా నమోదు చేస్తారు. ఇక, ఇళ్లకు సంబంధించిన వివరాల్లో ఇంటి గోడలు, గచ్చు, పైకప్పుల వివరాలు, వాటి పరిస్థితిని తెలుసుకుంటారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు?, ఇంటికి ఎన్ని గదులు ఉన్నాయి? వివాహిత జంటలు, కుటుంబ పెద్ద మహిళా? పురుషుడా? వంటి వివరాలను సేకరిస్తారు.

సరిహద్దులకు తుదిగడువు

రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పరిపాలనా సౌలభ్యం కోసం చేసే జిల్లాలు, తాలూకాలు, పోలీసు స్టేషన్ల సరిహద్దుల నిర్ణయాన్ని ఈ ఏడాది డిసెంబరు 31 నాటికి ముగించాలని మృత్యుంజయ్ కుమార్ సూచించారు. డిసెంబరు 31నాటికి ఉన్న సరిహద్దులను జన గణనకు ప్రామాణికంగా తీసుకుంటామని వివరించారు. గ్రామాలు, పట్టణాలను ఏకరీతి గణన బ్లాకులా విభజించనున్నట్టు తెలిపారు. ఒక్కొక్క బ్లాకుకు ఒక ఎన్యూమరేటర్‌ను నియమించనున్నట్టు పేర్కొన్నారు.

బిహార్‌లో 3 కోట్ల మంది ఓటర్లపై ఈసీ కీలక ప్రకటన

బిహార్ ఓటర్ల జాబితాకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. 2003 నాటి రాష్ట్ర ఓటర్ల జాబితాను త్వరలోనే వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయనున్నట్టు తెలిపింది. ఈ జాబితాలో మొత్తం 4.96 కోట్ల మంది ఓటర్ల వివరాలు ఉన్నాయని, వీరు ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని పేర్కొంది. మిగిలిన 40 శాతం మంది ఓటర్లు మాత్రం.. ఎన్నికల సంఘం పేర్కొన్న 11 ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకదానిని సమర్పించాలని తెలిపింది. ఈ ఓటర్ల సంఖ్య 3 కోట్లుగా ఉందని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వల్ల ఓటర్లకు మేలు జరుగుతుంది. అర్హులైన ఏ ఒక్కరూ తమ ఓటు హక్కును కోల్పోరు. అదేవిధంగా అక్రమంగా ఓటు హక్కు పొందిన వారిని నిలువరించే అవకాశం ఉంటుంది" అని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. కాగా, బిహార్‌లో మొత్తం 7.89 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు.



## వివాహ హామీలపై హైకోర్టు

# సంచలన తీర్పు !

హైకోర్టు తుది తీర్పు:అయితే, ఈ కేసును విచారించిన జస్టిస్ ఎన్. తుకారాంజీ, పెళ్లి చేసుకుంటానని హామీ ఇవ్వడం, ఆ తరువాత ఆ హామీని నెరవేర్చకపోవడం మోసం కావచ్చు కానీ%ఔ% అది నేరంగా పరిగణించదగిన మోసం (క్రిమినల్ చెటింగ్) కిందకు రాదు అని తెలిపింది. ఆ హామీ ఇచ్చే సమయంలోనే ఆ వ్యక్తికి మోసం చేయాలనే ఉద్దేశం ఉన్నట్టు స్పష్టమైన ఆధారాలు ఉన్నట్లైతే మాత్రమే %-% క్రిమినల్ కేసు కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసులో అలాంటి ఆధారాలు లేనందున, ఫిర్యాదు మోసం కేసుగా పరిగణించదగదని తీర్పు ఇచ్చి కేసును కొట్టివేసింది.

# జూరాలకు వరద ఉధృతి

ఎడమ కాల్వ ద్వారా 150 క్యూసెక్కులు, కుడి కాల్వ (%=వీజ%) ద్వారా 290 క్యూసెక్కులు విడుదల చేశారు.)జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు (9.657 టీఎంసీలు సామర్థ్యం) కాగా, ప్రస్తుతం నీటిమట్టం 317.300 మీటర్లు వద్ద ఉంది. మొత్తం నీటినిల్వ 7.279 టీఎంసీలు కాగా, ఇందులో 3.572 టీఎంసీలు జీవ నీటిగా (లైవ్ స్టోరేజ్) ఉంది.ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు పర్యవేక్షణను కఠినంగా కొనసాగిస్తున్నారు. ప్రాజెక్టు దిగువన నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# ఎయిర్ ఇండియా విమాన ఘటనలో కుట్ర కోణం..?

ఇంధన సరఫరా లోపం లేదా ఇతర సాంకేతిక కారణాలవల్ల ఈ ప్రమాదం జరిగిందో నివేదిక ద్వారా తెలుస్తుందని ఆయన అన్నారు. నివేదిక మూడు నెలల్లో రానుందన్నారు. %కూ×% 171 ప్రమాదం తరువాత %ణ+జూ% అన్ని డ్రీమ్‌లైనర్ విమానాలను పరిశీలించిందని ఎలాంటి లోపాలు లేవని తేల్చిందన్నారు. ప్రజలు ఇప్పుడు భయపడటం లేదని, వారు సౌకర్యవంతంగా ప్రయాణిస్తున్నారని చెప్పారు.డీజీసీఏ 419 సాంకేతిక సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడంపై పనిచేస్తున్నట్లు కేంద్ర మంత్రి మురలీధర్ వెల్లడించారు. ప్రైవేటు విమానయాన సంస్థలు సొంతగా ఎవర్నీ నియమించుకోకూడదని.. డీజీసీఏ అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఆయా సంస్థలు సుదీర్ఘ సమయం పనిచేయాలని పైలట్లపై ఒత్తిడి చేసి వేధిస్తే.. డీజీసీఏను సంప్రదించాలని సూచించారు మంత్రి మురలీధర్ మోహొల్.

# పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జుల నియామకం..

మొత్తం 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఒక్కో వైస్ ప్రెసిడెంట్, ముగ్గురు జనరల్ సెక్రటరీలను నియమించే విధంగా పార్టీ కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ నేపథ్యంలో, ఆదిలాబాద్ ఎస్టీ పార్లమెంట్ నియోజకవర్గానికి కే.రఘువీర్ రెడ్డి ఇన్‌చార్జ్‌గా నియమితుడయ్యారు.

కరీంనగర్ %-% నాయిని రాజేందర్ రెడ్డి (ఎమ్మెల్యే)

జహీరాబాద్ %-% బండి రమేష్

పెద్దపల్లి %-% గాలి అనిల్ కుమార్

నిజామాబాద్ %-% బల్మూరి వెంకట్ (ఎమ్మెల్సీ)

మెదక్ %-% ఆలం ఖాన్

మల్కాజ్‌గిరి %-% భసవరాజు సారయ్య (ఎమ్మెల్సీ)

భోనగిరి %-% కోమటిరెడ్డి వినయ్ రెడ్డి

వరంగల్ %-% చిట్ల సత్యనారాయణ

మహబూబ్‌బాద్ %-% పొట్ల నాగేశ్వర్ రావు

ఖమ్మం %-% శ్రావణ్ కుమార్ రెడ్డి

చేవెళ్ల %-% బొంతు రామ్మోహన్

మహబూబ్‌నగర్ %-% ఎం. వేణు గౌడ్

సికింద్రాబాద్ %-% హనుమండ్ల జాన్సీరెడ్డి

హైదరాబాద్ %-% చిన్నపాటల సంగమేశ్వర్

నాగర్ కర్నూల్ %-% కొండేటి మల్లయ్య

నల్గొండ %-% నమిడ్ల శ్రీనివాస్


ఈ నియామకాల ద్వారా, కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయి కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంలో కొత్తగా నియమితులైన ఈ నాయకులు కీలక పాత్ర పోషించనున్నారు.

## మహాటీవిపై దాడి ఘటన..గెల్లు శ్రీనివాస్ సహా 12 మంది అరెస్టు

బంజారాహిల్స్, : మహాటీవీ కార్యాలయంపై దాడి ఘటనలో బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాసతోపాటు 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. కేటీఆర్‌పై ప్రసారం చేసిన కథనానికి నిరసనగా ఈ నెల 28న బీఆర్ఎస్వీ నాయకులు ఫిలింనగర్‌లోని మహాటీవీ కార్యాలయంపై దాడి చేసిన విషయం తెలిసిందే..! వీరు జరిపిన రాళ్ల దాడిలో కార్యాలయం ఫర్నిచర్, కార్లు ధ్వంసమయ్యాయి. సురేశ్ అనే ఉద్యోగి గాయపడ్డారు. చానల్ ఎగ్జిక్యూటీవ్ ఎడిటర్ అజిత ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు.. మొత్తం 24 మంది నిందితులను గుర్తించారు.వీరిలో బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్తో పాటు మరో 12 మందిని అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచారు. మరో 11 మంది పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గెల్లు శ్రీనివాస్ సహా.. మిగతా వారికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కాగా.. పోలీసు స్టేషన్లో గెల్లు శ్రీనివాస్, ఇతరులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్వీ నాయకులపై పోలీసులు ఉద్దేశపూర్వకంగా కేసు పెట్టారని ఆరోపించారు. మరోవైపు గెల్లు శ్రీనివాస్ అరెస్టు సందర్భంగా.. తెలంగాణ భవన్ వద్ద పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ పోలీసులు ఆరోపించారు. దీంతో గెల్లు శ్రీనివాస్, బాల్క సుమన్, మదుసూదనాచారి, తాత మధు, అభిలాషరావు, మన్నె గోవర్ధన్‌రెడ్డి, సునీత, పావని తదితరులపై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. అటు మహాటీవీ కార్యాలయంపై దాడిని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ నేత డాక్టర్‌సింగిరెడ్డి రోహిన్‌రెడ్డి, ఎస్సీ సెల్ నేత కాటూరి రమేశ్ తదితరులు ఖండించారు. ఆదివారం వారు మహాటీవీ కార్యాలయానికి చేరి, పరిస్థితిని పరిశీలించారు.

# న్యాయవాదుల రక్షణకు చట్టం చేయండి

హైదరాబాద్, జూన్ 29 : కక్షిదారులకు న్యాయం చేయడం కోసం పోరాడుతున్న న్యాయవాదులపై ఇటీవల దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్టును తీసుకురావాలని హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజప్తి చేసింది. ఆ సంఘం అధ్యక్షుడు ఏ జగన్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అడ్వకేట్స్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీకి 50 ఎకరాల స్థలం కేటాయించాలని, హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్‌కు ఏటా రూ.5 కోట్లు ఇవ్వాలని కోరారు.జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు న్యాయవాదుల సంక్షేమానికి రూ.100 కోట్లు కేటాయించాలని కోరారు. 2019 తర్వాత నమోదు అయిన న్యాయవాదులకు హెల్త్ కార్డ్స్ అందజేయాలని కోరారు. సీఎంను కలిసిన వారిలో హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ కార్యదర్శి కాజా విజారత్ అలీ తదితరులు ఉన్నారు.



# కేంద్రమంత్రి అమిత్ షా చేతుల మీదుగా నిజామాబాద్ లో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం

**హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ..**

**పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేసిన మంత్రి తుమ్మల..**

**ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క వున్న యాటపాక, కన్నాయిగూడం, పిచుకలపాడు మరియు పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని కోరిన మంత్రి తుమ్మల ..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 (అక్షరంన్యూస్)**



నిజామాబాద్ లో కేంద్రమంత్రి అమిత్ షా
చేతుల మీదుగా పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభమయింది. ఇదివరకే రాష్ట్రంలోని నిజామాబాద్ కి పసుపు బోర్డు కేటాయించిన
కేంద్ర ప్రభుత్వం, నేడు దాని ప్రధాన కార్యాలయాన్ని నిజామాబాద్ లో ప్రారంభించింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరపున వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిజామాబాద్ ఇంచార్జీ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. నిజామాబాద్ కి పసుపు బోర్డు ప్రకటించి, దాని కార్యాలయాన్ని కూడా ప్రారంభించినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ తరపున కృతజతలు తెలిపారు. అలాగే పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పసుపు రైతులు తమ పంటను కనీస మద్ధతు ధరకు అమ్ముకునే విధంగా ధరలలో స్థిరికరణ తేవాలన్నారు. అందుకోసం పసుపు పంటకు కనీస మద్ధతు ధర ప్రకటించాలని, %హీూ=ఖఖీజుణ, చీూఖీజుణ% వంటి సంస్థల ద్వారా నేరుగా కొనుగోళ్లను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పసుపు ప్రధానంగా పండే ప్రాంతాలలో డ్రైయింగ్ ప్లాట్‌ఫార్మలు నిర్మాణానికి కేంద్ర నిధులను కేటాయించాలన్నారు. రైతుల వద్దనే పసుపు పాలిషింగ్, గ్రేడింగ్ యంత్రాలను అందుబాటులోకి తేవడం ద్వారా మార్కెట్ విలువ పెరుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. అధిక కర్క్యుమిన్ శాతం, వ్యాధి నిరోధకత, ఎగుమతులకు అనుకూలత కలిగిన విత్తన రకాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తూ, ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక పసుపు పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు.
పసుపు సాగు యాంత్రీకరణ, విలువ ఆధారిత గొలుసు అభివృద్ధిపై ఐఏఆర్ మరియు
యుజిసి మద్దతుతో పరిశోధనలకు తోడ్పాటు కల్పించాలని, భౌగోళిక సూచిక (జిఐ) ఆధారంగా తెలంగాణ పసుపును అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రాండ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని అన్నారు. పసుపు పంటను ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటు డాక్యుమెంటేషన్‌ను సరళీకరించడం, అంతర్జాతీయ వాణిజ్య డెలిగేషన్లు, ఎగ్జిబిషన్లలో రైతుల పాల్గొనడాన్ని ప్రోత్సహించాలన్నారు.
పసుపు రైతులకు వారి స్థానిక భాషల్లో సలహాలు అందించే విధంగా మొబైల్ యాప్ లు అభివృద్ధి చేయాలని, విలువ ఆధారిత, సేంద్రీయ సాగు, అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలపై రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, పసుపు సాగులో కార్మిక వ్యయాన్ని తగ్గించేందుకు %వీ+చీ=జు+గా% పథకంతో సమన్వయం చేయాలన్నారు. పసుపు రంగ అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించేందుకు వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డు మరియు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని,
ప్రస్తుత పసుపు సాగు పరిస్థితులపై బేస్‌లైన్ సర్వేను చేపట్టి, వచ్చే ఐదు సంవత్సరాల కోసం ప్రణాళికను రూపొందించాలని అన్నారు.

ఏపిలోని నాలుగు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలి.
ఏపి పునర్విభజన చట్టం 2014 లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క గ్రామాలైన యాటపాక, కన్నాయిగూడం, పిచుకలపాడు మరియు పురుషోత్తపట్నం లను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని లేఖ ద్వారా కోరారు.
భద్రాచలం పట్టణం తెలంగాణలో కొనసాగుతుండగా, యటపాక, కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం అనే గ్రామ పంచాయతీలు %ళి%17 రెవెన్యూ గ్రామాలు%ఠి% విభజనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిపారని, వీటి వలన అనేక పరిపాలనా, అభివృద్ధి ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా భద్రాచలం పట్టణం మరియు తెలంగాణ ప్రధాన మండలాల మధ్య రవాణా అంతరాయం ఏర్పడుతుందని, భద్రాచలంలోని విద్యాసంస్థల్లో చదివే గిరిజన విద్యార్థులకు రాకపోకల్లో మరియు రెండు రాష్ట్రాల చెక్‌పోస్టుల వల్ల గిరిజనులు, వాణిజ్య వాహనాలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతం కావడం వల్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు కూడా ఏర్పడుతున్నాయని, భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్వహణకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని, ఎందుకంటే దేవస్థానం భూములు ఏపీ పరిధిలో ఉన్నాయని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు, ఆ గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడం అత్యవసరమని మంత్రి లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం తగిన చట్టపరమైన, పరిపాలనా చర్యలు తీసుకోవాలని కోరారు.

# జిల్లా 320 ఈ మార్కెటింగ్ కోఆర్డినేటర్ గా లగడపాటి ప్రభాకర్ రావు

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 వైరా/ (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఎం జె ఎఫ్ లయన్ లగడపాటి ప్రభాకర్ రావు
ను జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ నియమితులయ్యారు. ఆదివారం నల్లగొండ జరిగిన ప్రిమిలరీ క్యాబినెట్ మీటింగ్ జిల్లా320 ఈ గవర్నర్ ఎలెక్ట్ లయన్ పి ఎం జె ఎఫ్ మదన్మోహన్ రేపాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశం తదనంతరం కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ గా లగడపాటి ప్రభాకర్ రావు మరో ఇద్దరు సభ్యులతో నియమితులయ్యారు. జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ గా నియమితులైన లగడపాటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ జిల్లాలో అన్ని క్లబ్బులను సమన్వయం పరుస్తూ క్లబ్బు సేవా కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేపట్టి విధంగా తద్వారా క్లబ్బుల సేవా కార్యక్రమాలను సమాజంలో ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా చేస్తానని క్లబ్బు లో అధ్యక్షులు చేసే ప్రతి సేవా కార్యక్రమాన్ని జిల్లా నాయకత్వంతో సమన్వయ పరుస్తూ వారి చేసిన సేవా కార్యక్రమాలను వివరిస్తూ సమన్వయ పరచడమే మార్కెటింగ్ అధ్యక్షులుగా ముఖ్య ఉద్దేశమని లగడపాటి ప్రభాకర్ రావు తెలిపారు జిల్లా మార్కెటింగ్ సభ్యులుగా దేవరకొండ క్లబ్ కు చెందిన రాజేష్ మరియు దమ్మపేట క్లబ్ కు చెందిన దారా యుగేంద్రావును నియమించినట్లు ప్రభాకర్ రావు తెలిపారు వైరా లయన్స్ క్లబ్ నుండి జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ గా నియమితులైన లగడపాటి ప్రభాకర్ రావు ను పలువురు అభినందనలు తెలిపారు అభినందనలు తెలిపిన వారిలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు రీజియన్ చైర్మన్ చలువాది నగేష్(%ణ%) జోన్ చైర్మన్లు పెనుగొండ ఉపేందర్ రావు ఉంద్రు వరలక్ష్మి జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు(%ణ%) జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావుడాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు మాదినేని సునీత గజ్జల కృష్ణమూర్తి ఏడు నూతల బుచ్చి రామారావు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ సెక్రటరీ అబ్బూర్ రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ క్లబ్ సభ్యులు చెరుకూరి శ్రీనివాసరావు గద్దె నీరజ మిట్టపల్లి సత్యంబాబు షేక్ లాల అహ్మద్ కన్యధారి



హనుమాయమ్మ కొల్లా రాంబాబు కట్ల సురేష్ రంగా సత్యనారాయణ మాదినేని దుర్గాప్రసాద్ పుప్పాల అనంతరామయ్య నల్లమోతు లక్ష్మీనారాయణ కొమిరిశెట్టి శ్రీధర్ సూతకాని జైపాల్ మిట్టపల్లి నాగి పోలా శ్రీనివాసరావు వై మోహన్ రెడ్డి శీలం పిచ్చిరెడ్డి మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ నాగభూషణం మిట్టపల్లి నాగేశ్వరరావు( గోల్డ్) మిట్టపల్లి రాఘవరావు వజ్జి నేపల్లి చక్రవర్తి తదితరులు అభినందనలు తెలియజేశారు.

# ఆర్యవైశ్యులను పార్టీలకతీతంగా గెలిపించండి...

**తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ పిలుపు..**

**ఆర్యవైశ్య వైరా మండల మహాసభ ఆధ్వర్యంలో.. 'పసుమర్తి' కు ఘన సన్మానం...**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 /వైరా (అక్షరంన్యూస్)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులు
అందరు ఐక్యంగా ఉండి పోటీచేసి మన ఆర్యవైశ్యులుఏ పార్టీ నుండి పోటీ చేసిన పార్టీలకతీతంగా మన సభ్యుల గెలుపు కోసం కృషి చేయాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు .. వైరా ఆర్యవైశ్య మండల సభ ఆధ్వర్యంలో వైరా మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ అధ్యక్షతన వైరా లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం నూతన జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రావు కు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు..
ఈ సన్మాన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ తక్షణ మాజీ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు , తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు దోసపాటి సంధ్యారాణి తో పాటు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రథమ ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు కి కూడా
ఈ సందర్భంగా ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అమర వాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్య సామాజిక వర్గంలో ఎవరైనా పేద ఆర్యవైశ్యులు ఉన్నట్లయితే వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారి అండగా ఉండాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో
వైరా పట్టణ అధ్యక్షుడు ధారా వెంకటకృష్ణ మహిళా మండలాధ్యక్షురాలు బొగ్గవరపు సునీత ఆర్యవైశ్య సంఘం నాయకులు



డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, కొప్పురా వూరి వెంకటేశ్వరరావు,మిట్టపల్లి సత్యంబాబు, నూకల ప్రసాదరావు,వెంకట సుబ్బారావు, చక్రధరరావు, మిట్టపల్లి వెంకటరమణ,గజ్జల కృష్ణమూర్తి, సముద్రాల మురళీకృష్ణ, కొల్లా రాంబాబు,
చల్లా వెంకటరమణ, జిల్లా అవినాష్, బోనాల సాయి నిఖిల్, తెల్లాకుల సందీప్, విజయ్ కుమార్, యంద్రపూడి శివశంకర్, ఆర్యవైశ్య యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పురావూరి శబరి నాథ్, యువజన సంఘం మండల అధ్యక్షుడు వెంకట సుజిత్ , కొమిరిశెట్టి శ్రీధర్, వేముల కిషోర్, కటకం శివకృష్ణ, నూకల అన్నపూర్ణ, కొదుమూరి భాగ్యలక్ష్మి, రాయల రోజా, రాయల అన్నపూర్ణ, గజ్జల మాణిక్యమ్మ, వనమా మణి కుమారి, మిట్టపల్లి మహాలక్ష్మి, మాలే ఉదయ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు..

# నిడిగొండలో వర్షాలు కురువాలని గ్రామ దేవతలకు జలాభిషేకం, పూజలు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూన్ 29:**

అరుద్ర కార్తె మొదలయినప్పటికి వర్షాలు కురువక పోవడంతో పత్తి విత్తనాలు మొలకెత్తక పోవడం వల్ల తీవ్ర అందోళనకు గురైన మండలంలోని నిడి గొండ గ్రామానికి చెందిన మహిళలు శ నివారం డప్పు చప్పుల మధ్య నీటి బిందెలతో వెళ్లి గ్రామ దేవతలైన పోచమ్మ, దుర్గమ్మ, ఎల్లమ్మకు తల్లులకు జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలతో పాటు నైవేద్యం సమర్పించి వరణుడు కరుణించి వర్షాలు కురియాలని మొక్కుకున్నారు. అనంతరం మహిళలంతా సుట్టుక ముదు( బతుకమ్మ) ఆడినారు కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆక్సిజన్ యంత్రం వితరణ చేసిన రాహుల్ గౌడ్



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 29 (అక్షరం న్యూస్)**

అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళకు తన సొంత ఖర్చులతో ఆక్సిజన్ యంత్రాన్ని కొనిచ్చి మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు సిరిసిటీ రాహుల్ గౌడ్ స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామానికి చెందిన గంగారపు రాజమ్మ కు ఇటీవల ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ వచ్చి ఊపిరి తీసుకోవడంలో కష్టంగా ఉండడంతో హాస్పిటల్లో చేర్చి వైద్యం అందించే నేపథ్యంలో ఈమెకు ఎప్పటికీ ఆక్సిజన్ అవసరమని వైద్యులు చెప్పడంతో తన సొంత గ్రామానికి వచ్చి ఆక్సిజన్ లేక ఇబ్బంది ఇబ్బంది పడుతున్నారు ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు రాహుల్ గౌడ్ మానవత దృక్పథంత తో తన సొంత ఖర్చులతో ఆక్సిజన్ మిషన్ కొని బదురాలకు అందజేశారు ఈ సందర్భంగా బాధ్యురాలు మాట్లాడుతూ మాలాంటి నిరుపేదలకు ఆక్సిజన్ మిషన్ అందించినందుకు రాహుల్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా మాలాంటి నిరుపేదలకు కష్టం వచ్చే ఆదుకోవడానికి ముందుకు రావడం సంతోషకరమని రాహుల్ గౌడ్ ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండి మాలాంటి పేదవారిని ఆదుకునే విధంగా దేవుడు చల్లగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ మండల వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య మల్లికార్జున స్వామి ఆలయ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజయ్య సమ్మిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్ యాదవ్ డాక్టర్ వంగా రవీందర్ యాదవ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# రోడ్లపై ఫుల్ విల్స్ టాక్టర్లు నడపవద్దు..

**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు..**

**ట్రాక్టర్ నిర్వాహకులు సహకరించాలి.**

**వైరా ఎస్సై పుష్పాల రామారావు**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29/ వైరా (అక్షరంన్యూస్)**

రోడ్లపై ఫుల్ హిల్స్ ట్రాక్టర్లు నడిపి రోడ్లను పాడు చేయొద్దని ట్రాక్టర్ల యజమానులు సహకరించాలి, ఫుల్ విల్స్ ట్రాక్టర్లు రోడ్లపై తిప్పడం వల్ల రోడ్లు పాడైపోతాయని దాంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు ముఖ్యంగా పాడైపోతాయని దీనిని ప్రతి ఒక్క ట్రాక్టర్ నిర్వాహకులు గమనించాలని వైరా
ఎస్సై పి. రామారావు అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై ఫుల్ విల్స్ ట్రాక్టర్లు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మన రోడ్లను మనమే కాపాడుకోవాలని వ్యవసాయ కాలం ప్రారంభమైన నేపథ్యంలో వరి నాట్లు సమయంలో ముఖ్యంగా ట్రాక్టర్ నిర్వాహకులు ఫుల్ వీల్స్ ట్రాక్టర్లు రోడ్లపైకి రానివద్దని వ్యవసాయ భూములు ఉన్న వద్దకి ట్రాక్టర్లు తీసుకెళ్లి ఆ ప్రాంతంలోనే ఫుల్ వీల్స్ ఫిట్ చేసుకోని తొక్కించుకోవాలని ఆయన సూచించారు. పులివిల్స్ ట్రాక్టర్ల పై ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది ఎస్సై తెలిపారు.

# మున్సిపాలిటీ నుంచి ట్రెడ్ లైసెన్స్ గురించి ఎటువంటి ఫోన్ కాల్స్ చేయడం లేదు.....

**ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 (అక్షరంన్యూస్)

మున్సిపాలిటీ నుంచి ట్రెడ్ లైసెన్స్ గురించి ఎటువంటి ఫోన్ కాల్స్ చేయడం లేదని, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పేరిట వస్తున్న ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని పెద్ద పెద్ద భవనాలు, ఆసుపత్రులు, వాణిజ్య వ్యాపారవేత్తలకు 9346423925 నెంబర్ నుంచి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ చేసినట్లుగా ఫేక్ ఫోన్ కాల్స్ చేసి ట్రేడ్ లైసెన్స్ డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నారని, ప్రజలు వ్యాపారులు ఎవరు ఎటువంటి ఫోన్ కాల్స్ ను పట్టించుకోవద్దని, మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఎటువంటి ఫోన్ కాల్స్ ద్వారా బిల్లుల సేకరణ జరగదని అన్నారు
ఫేక్ కాల్స్ నమ్మి ఎవరు డబ్బులు చెల్లించి మోసపోవద్దని, ఇటువంటి ఫోన్ కాల్స్ పై ఇప్పటికే సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు నమోదు చేశామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహా న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య..

**సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29( అక్షరంన్యూస్)**

మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి హేయమైన చర్యగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ గారు తీవ్రంగా ఖండించారు.పత్రికా విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా ఇలాంటి దాడులు జరగడం దురదృష్టకరం
మీడియా ప్రసారాలు, కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలుంటే, వాటిని తెలియజేసేందుకు చట్టపరమైన మార్గాలు ఉన్నాయి. మీడియా కార్యాలయాల పై దాడులు చేయడం సహించదగిన పరిణామం కాదు
ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వాస్తవాలను ప్రజలకి వివరిస్తున్న మహాన్యూస్ పై దాడి చేయడం అప్రజాస్వామికంమహా న్యూస్ ఛానల్‌పై జరిగిన ఈ దాడిని అన్ని ప్రజాస్వామ్యవాద వాదులు ఖండించాల్సిన అవసరం ఉందిదాడికి పాల్పడిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావితం కాకుండా చూడాలి అని తెలియజేశారు

# తేహాన్స్ శౌర్యను ఆశీర్వదించిన ..సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు జివిఆర్, నాగమణి దంపతుల మనవడు శశిధర్, సింధు దంపతుల కుమారుడు తేహాన్స్ శౌర్య అన్నప్రశన్న వేడుక ఆదివారం లోని గార్ల ఒడ్డు గ్రామంలోని
శ్రీ నరసింహ స్వామి దేవాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి
మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు.
ఈ సందర్భంగా జివిఆర్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడెం వీర మోహన్ రెడ్డి , కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సింగరేణి జల, సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో వేగం పెంచాలి.

**ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.**

**.నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలి..**

**.సింగరేణి అభివృద్ధి సమీక్షలో పాల్గొన్న డిప్యూటీ భట్టి విక్రమార్క మల్లు.**

**బెల్లంపల్లి,జూన్ 29( అక్షరం న్యూస్)**

సింగరేణి సంస్థ చేపట్టనున్న 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్, 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ఏర్పాట్ల సన్నాహాలను మరింత వేగవంతం చేయాలని, కాల పరిమితిని విధించుకొని సత్వరమే ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో సింగరేణి కాలరీస్ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టనున్న సోలార్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్, ఇతర పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్లపై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సింగరేణి సంస్థ లోయర్ మానేరు డ్యాం రిజర్వాయర్ పై నిర్మించనున్న 300 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, మల్లన్న సాగర్ పై నిర్మించతలపెట్టిన 500 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ లకు ఇరిగేషన్ శాఖ ద్వారా రావాల్సిన అనుమతులకు లేఖలు రాయాలని ఆదేశాలు ఇచ్చారు. అనుమతుల కోసం నిత్యం సంబంధిత విభాగాలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. అలాగే ఈ ప్రాజెక్టును పూర్తి లాభదాయకంగా చేపట్టేలా ఆదేశాలు ఇచ్చారు. సింగరేణి సంస్థ రాష్ట్రంలోని ఐదు జిల్లాలలో ఏర్పాటుచేయ తలపెట్టిన 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్లకు సంబంధించిన డిపిఆర్ లను వచ్చే నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఈ వినూత్న ప్రాజెక్టును మరింత ఆమోదయోగ్యంగా మార్చేందుకు వీలుగా అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు.

రామగుండం-1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్ట్ నీటి సంపు ఆధారంగా నిర్మించ తలపెట్టిన 500 మెగావాట్ల పంపుడ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణం పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు.

అలాగే రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 1500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను ఆ రాష్ట్రంలోని సోలార్ వ్యాలీలో త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏర్పాటు చేసే 800 మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టు ఏర్పాటుపైనా కూలంకశంగా చర్చించారు. రాజస్థాన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా ఈ అంశాన్ని వీలైనంత త్వరగా క్యాబినెట్లో ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.



ఈ ప్లాంట్ లతోపాటు సింగరేణి ఏర్పాటు చేయనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజీ సిస్టం వంటి ఇతర పనులపై కూడా ఆయన నిశితంగా సమీక్షించారు. ఇంధన శాఖకు సంబంధించిన అన్ని విభాగాల పనితీరును, చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుగా డాష్ బోర్డును రూపొందించాలని ఆదేశించారు.

పథకాల అమలులో వేగం పెంచాలని ఆయన ఆదేశించారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ చేపట్టనున్న సోలార్, ఫ్లోటింగ్ సోలార్, పునరుత్పాదక ప్రాజెక్టులకు సంబంధించి వివరించారు.

సింగరేణి సంస్థ ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 7 వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలనుకుంటుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వ శాఖల నుండి పలు రకాల అనుమతులు ఇప్పించవలసిందిగా కోరారు. ఈ వ్యాపార విస్తరణ చర్యల వల్ల సంస్థ సుస్థిర భవిష్యత్ సాధ్యమన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, తెలంగాణ రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ ఆనీలా, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, ఈడీ(ఎస్టీపీపీ) చిరంజీవులు, జీఎంలు జానకీ రామ్, శ్రీనివాసులు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సై అంటే సై అంటున్న ప్రభుత్వం

### ప్రధాన పార్టీలుసమాయత్తం...

### బీసీ రిజర్వేషన్లపై ఇంకా రాని స్పష్టత ....

**బెల్లంపల్లి, జూన్ 29(అక్షరం న్యూస్)**

ఎన్నికలు త్వరితగతిన నిర్వహించాల్సిందే అని న్యాయస్థానం ఆదేశించడంతోస్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. ఇప్పటికే ప్రభుత్వం అధికారులకు ఆదేకాలు జారీ చేసినట్లు సమాచారం. కాగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను ఎప్పుడు నిర్వహించినా ఎదుర్కొనేందుకు అన్ని రాజకీయ పార్టీలు సైతంసమాయత్తం అవుతున్నాయి. ఇటీవల మున్సిపాలిటీలు,మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో డీలిమిటేషన్ ప్రక్రియపూర్తి చేసిన ప్రభుత్వం దాన్ని అధికారికంగా ప్రకటించేందుకు నిర్ణయించింది. మున్సిపాలిటీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ దాదాపుగా పూర్తి కావడంతో స్థానికసంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలనే అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటికేపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియను ప్రభుత్వం దాదాపుగా పూర్తి చేసింది. ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి కాగా బ్యాలెట్ బాక్సుతదితర సామగ్రి కూడా జిల్లాలకు చేరుకుంది. ఈక్రమంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకుప్రభుత్వం పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతుందని వినిపిస్తోంది. అయితే మున్సిపల్ ఎన్నికలు జరిగిన తర్వాతే.పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తారని కూడా మరో వైపు చర్చలు జోరందుకున్నాయి. మొత్తంగా ఆప్రక్రియలను పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం కూడాసిద్ధంగా ఉంది.

బీసీ రిజర్వేషన్లపై ఇంకా రాని స్పష్టత...

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్, పంచాయతీ ఎన్నికలకుసిద్ధపడుతుండటంతో బీసీ రిజర్వేషన్ల విషయమై ఇంకా స్పష్టత రాకపోవడంతో కొంత అనిశ్చితి నెలకొంది.

జిల్లాలో 306పంచాయతీలు..మంచిర్యాల జిల్లాలో మున్సిపాలిటీల డీలిమిటేషన్ తర్వాత పంచాయతీ ల సంఖ్య 306కు పరిమితమైంది. గతంలో 311గ్రామ పంచాయతీలు ఉండగా 5 పంచాయతీలు హాజీపూర్ మండలం, వేంపల్లి, ముల్కల్ల, గుడిపేట, చందనాపూర్, నర్సింగాపూర్, పంచాయతీలను మంచిర్యాలమున్సిపల్కార్పొరేషన్లో విలీనం చేసారు. దీంతో పంచాయతీల సంఖ్య 306కు ఫైనల్అయ్యింది. అలాగే ఆయా పంచాయతీల పరిధిలో 101 క్లస్టర్లుగా విభజించారు. జిల్లాలో మూడు విడతల్లో పం చాయతీ ఎన్నికలను నిర్వహించాలనిప్రతిపాదించిన ప్పటికీ రెండు విడతల్లోనే పూర్తి చేసేలా రాష్ట్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టినట్లు సమాచారం. జిల్లాలో ని 101క్లస్టర్లకు ఒక్కో క్లస్టర్ఇద్దరు చొప్పున అధికారు లను%శీ% నియమించి శిక్షణ అందజేశారు.




వ్యూహాలకు పదును పెడుతున్న పార్టీలు....

ప్రధాన పార్టీలు..స్థానిక ఎన్నికల్లో తమ అభ్యర్థులను గలిపించుకోవడం ద్వారా పట్టునిలుపుకునేందుకు ఆయా పార్టీల్లోని ముఖ్యనేతలు వ్యూహరచన చేసుకుంటున్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ముగ్గురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, వినోద్, వివేక్ ప్రాతినిధ్యం వహిస్తుండగా చెన్నూరు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న వినోద్ ఇటీవలే మంత్రివర్గంలో చోటు దక్కింది. స్థానిక ఎన్నికల్లో గెలుపు,ఓటములు వీరికి ఒక సవాలుగానే చెప్పవచ్చు.ఎమ్మెల్యే ఎవరినిఅభ్యర్థులను నిలబెడితే వారిదే గెలుపు అన్నధీమాలో వారి వారి పార్టీలకు చెందిన ఆయాఅభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు.కాంగ్రెస్ పార్టీ మాత్రం రాష్ట్రంలో అధికారంలో ఉండడం, ఏడాదిన్నర కాలంగా మహిళలకుఉచిత బస్సు, రైతులకు రుణ మాఫీ, రైతుభరోసా, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు,సన్నరకం ధాన్యానికి బోనస్ రూ. 500 వంటిపథకాల అమలు తమకు అనుకూలిస్తాయనికాంగ్రెస్ ఆశావహ అభ్యర్థులు అంచనావేస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలనుఎండగడుతూ ఎన్నికల ముందుకుపోయేందుకు సిద్ధం చేసుకుంటున్నాయి.ముఖ్యంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీలోనాయకుల మధ్య విభేదాల కారణంగా తమకు అనుకూలంగా ఉండే అవకాశం ఉన్నదనిఅంచనా వేస్తున్నారు. అయితే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే స్థానిక ఎన్నికల్లో విజయ తీరాలకు తీసుకువెళుతావని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆశాభావంతో ఉన్నారు.

# సేవా కార్యక్రమాలతోబాలిక పూజితకు నివాళులు..

### మొక్కలు నాటిన మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 /తల్లాడ (అక్షరంన్యూస్)

రెండు రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడిన బాలిక పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలతో నివాళులర్పించారు. తల్లాడ మండలం రామానుజవరం గ్రామంలో రెండు రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడిన అయిలూరి పూజిత పుట్టినరోజు సందర్భంగా ఆదివారం కుటుంబ సభ్యులు, స్థానిక



ప్రముఖులు, ఉపాధ్యాయులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.కళాశాల హాస్టల్లో ఉండడం ఇష్టం లేక శుక్రవారం రాత్రి పురుగు మందు తాగి పూజిత ఆత్మహత్యకు పాల్పడింది.ముందుగా పూజిత చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూజిత జ్ఞాపకార్థం మొక్కలు నాటారు.స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి శీలం శివపార్వతి, స్థానిక ప్రముఖులు శీలం శ్రీనివాసరెడ్డి, శీలం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ లో ప్రధాని నోట భద్రాచలం

### జాతీయస్థాయిలో మారుమోగిన భద్రాచలం పేరు

**భద్రాచలం జూన్ 29 (అక్షరం న్యూస్)**

123వ మన్ కీ బాత్ లో భద్రాచలం పేరును ప్రధాని నరేంద్ర మోడీ ఉచ్చరిస్తూ ప్రశంసించారు. జాతీయ స్థాయిలో భద్రాచలం పేరు మారు మోగింది. మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మంత్రం భారతదేశానికి కొత్త భవిష్యత్తును సృష్టించడానికి సిద్ధంగా ఉందని భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ప్రోగ్రాంలో భద్రాచలం స్వయం సహాయక మహిళలను ఆదివారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మన తల్లులు, సోదరీమణులు, అమ్మాయిలు నేడు తమకే కాకుండా మొత్తం సమాజానికి కొత్త దిశను సృష్టిస్తున్నారు. తెలంగాణలోని భద్రాచలం మహిళల విజయం గురించి తెలుసుకుంటే మీరు కూడా సంతోషిస్తారని, ఈ మహిళలు పొలాల్లో కూలీలుగా పనిచేసేవారని, వారు తమ జీవనోపాధి కోసం రోజంతా కష్టపడి పనిచేసేవారని, నేడు ఆ మహిళలు చిరుధాన్యాలు- శ్రీఅన్న- నుండి బిస్కెట్లు తయారు చేస్తున్నారని, ఈ బిస్కెట్లు హైదరాబాద్ నుండి లండన్ దాకా 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరుతో వెళ్తున్నాయన్నారు భద్రాచలం మహిళలు స్వయం సహాయక బృందంతో అనుసంధానమై శిక్షణ పొందారని,మిత్రులారా! ఈ మహిళలు మరో ప్రశంసనీయమైన పని చేశారని, వారు 'గిరి శానిటరీ ప్యాడ్లు' తయారు చేయడం ప్రారంభించారు. కేవలం మూడు నెలల్లో వారు 40,000 ప్యాడ్లను తయారు చేసి పాఠశాలలు, సమీపంలోని కార్యాలయాలకు పంపిణీ చేశారని, అది కూడా చాలా సరసమైన ధరకు అందజేశారని మన్ కీ బాత్ 123వ ఎపిసోడ్ లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసించారు.



## భద్రాచలం పేరును ప్రధాని నరేంద్ర మోడీ ప్రస్తావించి ప్రశంసలు కురిపించడం ఆనందంగా ఉంది

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్**



**భద్రాచలం జూన్ 29 (అక్షరం న్యూస్)**

నిరుద్యోగులైన గిరిజన యువతులు ప్రపంచంలో పోటీపడి డిమాండ్ ను బట్టి వ్యాపారం చేసి నష్టపోకుండా అధిక లాభాలు పొంది జీవనోపాధి పెంపొందించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాచలంలోని ఐటిడిఏ ప్రాంగణంలోని వైటిసి లో గిరిజన యువతులు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి యువతులకు వ్యాపారం లోని మెలకువలు సలహాలు సూచనలు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మీ గ్రామాలలోని మహిళల డిమాండ్ ను బట్టి బట్టలు డిజైనింగ్ చేయాలని, మహిళలందరూ ఐకమత్యంగా ఉండి ముక్కోటి శ్రీరామనవమి పండుగల సమయంలో మీరు తయారు చేసిన డిజైన్లను అమ్ముకునే విధంగా వెసులుబాటు కల్పిస్తానని, కుట్టు శిక్షణ నేర్చుకున్న యువతులకు హైదరాబాద్ పంపించి బొంబాయి మరియు పూణే రాష్ట్రాల నుండి వచ్చిన ఫ్యాషన్ డిజైనర్ తో మమేకం చేసి కొత్త, కొత్త డిజైన్లు తయారు చేసే విధంగా శిక్షణలు ఇప్పించి హైదరాబాదులోని శిల్పారామంలో ప్రత్యేకంగా మీరు తయారు చేసిన బట్టల డిజైన్లను అమ్ముకునే విధంగా అవకాశం కల్పిస్తానని అన్నారు. ఉత్సాహవంతులైన మహిళలకు మీ గ్రామంలోని అంగన్వాడి సెంటర్, ప్రభుత్వ పాఠశాలల పక్కన కుట్టుమిషన్లకు సంబంధించిన వర్క్ షెడ్డు ఈజీఎస్ ద్వారా కట్టించుకొని ఇటు పిల్లల ఆలనా పాలన మరియు మీ యొక్క బట్టలు కుట్టుకునే వ్యాపారం చేసుకోవచ్చని అన్నారు. కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలకు క్లస్టర్ వారిగా గ్రూప్స్ తయారు చేయించి మూడు క్లస్టర్లకు కలిపి ఎంబ్రాయిడరీ కి సంబంధించిన పెద్ద మిషన్ ఇప్పించడానికి కృషి చేస్తానని మహిళలందరూ ఎంబ్రాయిడరింగ్ శిక్షణ తీసుకొని నిష్ణాతులు కావాలని అన్నారు.

అనంతరం పిఎంఆర్సీ కార్యాలయం సందర్శించి కార్యాలయంలో గిరిజనులకు సంబంధించిన అన్ని రకాల సంక్షేమ పథకాల పెయింటింగ్ డిజైనింగ్ వేయించాలని, ముఖ్యంగా గిరిజనులకు పంపిణీ చేసే సంక్షేమ పథకాలు పోడు భూములకు సంబంధించిన జాబితా, నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణలు ఇప్పించే జాబితా మరియు గిరిజనులకు అన్ని విధాల ఉపయోగపడే అన్ని జాబితాలు రూపొందించి ప్రదర్శించాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడానికి ముఖ్యంగా విద్యుత్ సౌకర్యం, శానిటేషన్ పనులు, టాయిలెట్స్ బాత్రూమ్స్, డ్రైనేజీ సమస్యలు లేకుండా పనులు చేయించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

శ్రీరామ జాయింట్ లియాబిలిటీ మిల్లెట్ బిస్కెట్ యూనిట్ ని సంప్రదించి ఇక్కడ తయారుచేసిన మిల్లెట్ బిస్కెట్ల ఘనత జాతీయస్థాయి వరకు వెళ్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు ఐటీడీఏ భద్రాచలం పేరును భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రస్తావించి ప్రశంసలు కురిపించడం చాలా ఆనందంగా ఉందని, అందుకు మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఇదే స్ఫూర్తితో ఎటువంటి కల్తీ లేని ఆర్గానిక్ తినుబండారాలు తయారు చేసి మ్యూజియం మరియు దేవస్థానం కు వచ్చే భక్తులకు అందించాలని అన్నారు. మిల్లెట్ బిస్కెట్లు తయారీ కొరకు కొనుగోలు చేసే ముడి సరుకుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లెట్ బిస్కెట్లకు అవసరమయ్యే రాగులు, సజ్జలు, నెయ్యి ఇతర వస్తువులు బయట నుండి కాకుండా మన పంట పొలాలలో రాగులు సజ్జలు పండించుకొవాలని, నెయ్యిని మాత్రం మన గ్రామాలలోనే పశుసంపద ఎక్కువగా ఉన్నందున స్వచ్ఛమైన నెయ్యిని కొనుగోలు చేసుకోవాలని మహిళలకు సూచించారు. అలాగే మిల్లెట్ బిస్కెట్లకు సంబంధించిన బ్రాండింగ్ స్టిక్కర్లు సెలెక్ట్ చేసి ఐటిడిఏకు మంచి గుర్తింపు వచ్చేలా చూడాలని అన్నారు.

అనంతరం మిల్లెట్ బిస్కెట్ తయారీ గ్రూప్ మహిళలు ప్రపంచమంతట భద్రాచలం ఐటిడిఏ తరపున మిల్లెట్ బిస్కెట్ల తయారీకి సంబంధించిన అంశం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రస్తావించినందుకు కృతజ్ఞతగా పిఓ ఛాంబర్ లో ఐటీడీఏ పీవో బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ లకు మిల్లెట్ బిస్కెట్లు అందించారు.

ఈ కార్యక్రమంలో ఏఓ సున్నం రాంబాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏసీఎంవో రమేష్, టి ఏ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, ఆర్ ఐ నరసింహారావు, జేడీఎం హరికృష్ణ, మిల్లెట్ బిస్కెట్ తయారీ మహిళలు వెంకటలక్ష్మి, లలిత, మంగ వేణి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స, నేత్ర శస్త్ర చికిత్సా శిబిరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**భద్రాచలం జూన్ 29 (అక్షరం న్యూస్)**

ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స, ఉచిత నేత్ర శస్త్ర చికిత్సా శిబిరాలను భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన క్లబ్ జటావు, వికాస తరంగిణి వార్ల అధ్వర్యంలో యంఎన్ జె కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ వారి బృందము 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ బృందం వార్ల సహకారంతో నేడు భద్రాచలంలోని కూనవరం రోడ్ లో గల మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స మరియు నేత్ర శస్త్ర చికిత్స శిబిరంను డా.తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్యే భద్రాచలం మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ప్రారంభించారు. ఈ శిబిరంలో ముందుగా ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం గిరిజన ప్రాంతంలో కంటి చూపు తక్కువతో చాలా మంది బాధపడుతున్నారని, అదే విధంగా గర్భకోశ వ్యాధులు, రొమ్ముల్లో గడ్డలతో మహిళలు బాధపడుతున్నారని ఇటువంటి పేద ప్రజల, ఆదివాసీ గిరిజనుల ఆరోగ్యం సంరక్షించేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిబిరాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, స్వచ్ఛంద సంస్థల సేవలను అభినందించారు.

అనంతరం ఈ శిబిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరము నిర్వహించుటకు యంయన్ క్యాన్సర్ ఆసుపత్రి వారు, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారు ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలం మారుమూల ప్రాంతాలకు వారి బృందాలను పంపించడం అభినందనీయమని కొనియాడారు. భద్రాచలం డివిజన్ లో పుట్టుకతో వచ్చు రక్తహీనత, సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధిని పూర్తిస్థాయిలో పరీక్షలు చేసి, రక్తదాన శిబిరములను నిర్వహించి, ఈ వ్యాధులను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రణాళిక చేపడతామని తెలిపారు. అదే విధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు. ఈ శిబిరంలో డా.ఎస్.ఎల్.కాంతారావు డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ డాక్టర్ యం. శ్రీనివాసులు- డైరెక్టర్ యంఎన్ క్యాన్సర్ ఆసుపత్రి, డాక్టర్. జి, కృష్ణారెడ్డి- ఆంధ్ర మహిళా సభ ఆసుపత్రి సూపరింటెండెంట్ వార్ల సహకారంతో ఈ శిబిరం నిర్వహించగలిగామని, వారికి ధన్యవాదాలు తెలుపుతూ, మారుతి నర్సింగ్ కాలేజి విద్యార్థినులు, సిబ్బంది 210 గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి సర్వే జరిపినారని తెలిపారు. ఈ శిబిరములో శనివారం 650 మందిని కంటి చూపు తక్కువగా ఉన్న వారిని పరీక్షించి, 326 మందిని కేటరాక్ట్ కంటి ఆపరేషన్ల కొరకు ఎంపిక చేసినట్లు తెలిపారు. అదే విధంగా 17 మంది పురుషులలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కొరకు పరీక్షించారని, 92 మంది మహిళలో గర్భకోశ వ్యాధులతో బాధపడుతున్న వారిని పరీక్షించి క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కొరకు పరీక్షలు నిర్వహించినారని, 16 మందికి మోమోగ్రఫీ పరీక్షలు నిర్వహించి బ్రెస్టు క్యాన్సర్ నిర్ధారరణ కొరకు పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.దామోదర్రావు, ఆర్డీవో భద్రాచలం యంవిఐ యస్. వెంకటపుల్లయ్య, భద్రాచలం ఐఆర్సిటిసి డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు, జిల్లా కోఆర్డినేటర్, ఎ.జగదీష్, డాక్టర్ బి. సుబ్బరాజు, డాక్టర్. వి. జయభారతి, చారుగుళ్ళ శ్రీనివాస్, యస్.ఎన్.వి. రామారావు, యం. మధు మోహన్ రెడ్డి, క్యాన్సర్ నిపుణులు, డాక్టర్ పి, ప్రజ్ఞా, క్యాన్సర్ నిపుణులు, కమలా రాజశేఖర్, నక్కా వెంకన్న యాదవ్, టి.సిద్ధులు, జిఎస్ శంకర్రావు, కె.అబ్రహం, వి. కామేశ్వరరావు, బోగాల శ్రీనివాసరెడ్డి, బి.వెంకటరెడ్డి, ఆది, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్ బాబు నటుడు కాదు ఒక హీరో

### హీరోకు ఆస్కార్ అవార్డు ఇవ్వడం సభబే -శ్రీధర్ బాబుకు ఆస్కార్ అవార్డు ఇవ్వాలని కోరిన పుట్ట మధుకు కృతజ్ఞతలు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 29 అక్షరం న్యూస్:**
మంథని నియోజకవర్గం లోనే కాకుండా రాష్ట్రంలో రాత్రి పగలు అని తేడా లేకుండా ప్రజల కోసం ఒక హీరో లాగా సేవ చేస్తున్న నాయకుడైన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నటుడు కాదని ఆయన ఒక హీరో అని హిరో శ్రీధర్ బాబుకు ఆస్కార్ అవార్డు ఇవ్వాలని కోరిన పుట్ట మధుకు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం రామగిరి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా పని చేస్తు ఉంటే, నాకు నా రాజకీయ జీవితం ప్రశ్నార్ధకంగా మారే విదంగా ఉందని మాజీ నాయకుడు పుట్ట అక్కసు వెళ్ళబోతున్నాడని విమర్శించారు. మా మంత్రి వందల కోట్ల రూపాయల్లో అభివృద్ధి పనులు తీసుకోవచ్చి శంకుస్థాపనలు చేస్తుంటే పుట్ట మధు మతిభ్రమించి ప్రజలను తప్పుదోవ పట్టిచ్చేవిదంగా మాట్లాడుతున్నాడని అన్నారు. మంథని నియోజకవర్గంలో ఒక ఐటీ కంపెనీ పెట్టలేదని మాట్లాడుతున్న మదు కళ్ళు కనిపిస్తలేవా? మంథని, గోదావరి ఖని రోడ్లలో ఐటీ కంపెనీని ఏర్పాటు చేసి ఆరు నెలలు గడుస్తా ఉందని, స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించి సెంటెరీ కాలినీ లో
ఇండస్ట్రియల్ కి సంబంధించి మంత్రి ప్రయత్నం చేస్తున్నాడని, మంథనిలో రోడ్లకు సంబంధించింది
నిన్నటికి నిన్నా వందల కోట్ల రూపాయల నిధిని వేచించి మంథని రింగ్ రోడ్ కు గోదావరి పైన బ్రిడ్జి తో పాటు ఇండస్ట్రియల్ కారిడర్ ఏర్పాటు కు అడుగులు వేస్తున్నాడని, అందులో భాగంగా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూమిలో మరికొంత ప్రైవేట్ భూమి ఇద్దామనుకున్న మీరు కొంత మంది చిల్లరరమల్లరా కార్యకర్తలతో మీ బీఆర్ఎస్ పార్టికి సమ్మందించిన వారితో ఇండస్ట్రియల్ పార్కు రాకుండా ధర్నా చేయించింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఒకవేలా నువ్వు కాదంటే కాదా మేము దానిని నిరూపణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని,
కాబోయే రోజుల్లో కూడా ఆరోసారి ఎమ్మెల్యేగా శ్రీధర్ బాబును గెలుస్తారని, మీరే చెప్పుతుండడం చాలా సంతోషం అన్నారు. మంథని నియోజకవర్గంలోని ఓటర్లకు బువ్వ పెట్టనోడు, నీళ్లు పోయినోడు
ఆరు సార్లు శాసన సభ్యునిగా గెలవడం జరిగుతుందని అనుకున్నావు కాదా.... నిజంగా దేవుడా ఆపని చేస్తాడన్నారు.

**శ్రీధర్ బాబు నిజంగా ప్రజలకు దేవుడే**

మంథని ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు ఒక దేవుడి లెక్క కొలుస్తున్నారని పుట్ట మధు ఆరోపించడం నిజంగా నిజమేనని తిరుపతి యాదవ్ అన్నారు. మంథని నియోజకవర్గంలో గత 40 ఏండ్లుగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు, మంత్రి శ్రీధర్ బాబు



కుటుంబాన్ని మంథని ప్రజలు ఆరాధించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు వేసి గెలిపించకున్నారని, అందుకే శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గ ప్రజలకు ఒక దేవుడిలా రాత్రి పగలు పనిచేస్తున్నాడని కొనియాడారు. నీకు ఒక్కసారి మంథని ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే, రౌడీయిజం, గూండాయిజం చేయించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశావని, అందుకే ప్రజలు నీకు రెండోసారి కూడా గుణపాఠం చెప్పారని, ఇక నీ రాజకీయ జీవితం ముగిసినట్టేనని తిరుపతి యాదవ్ అన్నారు. ఆయన వెంట నాయకులు ఎల్లే రామ్మూర్తి, ఎస్ ఎస్ అన్వర్, తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు, గొర్రె నరేష్ యాదవ్, అంబీరు శ్రీనివాస్ పటెల్, ఇనగంటి చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ నగర్ డైలీ మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్







**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు గోదావరిఖని శివాజీ నగర్ డైలీ మార్కెట్ అభివృద్ధి పనులను శనివారం పరిశీలించారు. గోదావరిఖని కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మార్కెట్‌ను సందర్శించి, టి.యు.ఎఫ్.ఐ.డి.సి ద్వారా మంజూరైన రూ. 2.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ మరియు షెడ్ల నిర్మాణం జరుగుతున్నదని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు మెరుగైన వాణిజ్య వాతావరణం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తయ్యేలా అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## సంతాపం తెలిపిన లయన్స్ క్లబ్ సభ్యులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 29 అక్షరం న్యూస్**
లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలని మీడియా ఇంచార్జి, రత్నపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీ రావు తండ్రి కొండు సత్యనారాయణ ఆనారోగ్యం తో శివైక్యం చెందగా ఆదివారం వారి స్వగృహం నందు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ సభ్యులు పరమర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొల్మూరి శ్రీనివాస్, ఉప అధ్యక్షులు కళాధర్ రెడ్డి,కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి,కోశాధికారి శ్రీపాద రావు,డైరెక్టర్ ,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, ఎల్లంకి రామారావు మరియు సభ్యులు పరమకుశం శ్రీనివాస చారి, కొలిపాక సత్తయ్య,దొంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రామ్ నగర్ కు చెందిన యూత్ నాయకులు పెద్దలు వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వెలబుచ్చారు రత్నాపూర్ గ్రామానికి చెందిన యువజన నాయకులు వివిధ పార్టీల నాయకులు మహిళలు మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ ను కలిసి తమ సంతాపాన్ని వెలబుచ్చారు సెంటినరీ కాలనీ టీబీజీకేఏస్ నాయకులు తమ సంతాపాన్ని వెలబుచ్చారు. రామగిరి ప్రెస్ క్లబ్ సభ్యులు కూడా తమ సంతాపాన్ని వెలవచ్చారు.

## పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా

### రూ:1.68 లక్షల చెక్కుల పంపిణీ



**హుస్నాబాద్/సిద్దిపేట జూన్ 29(అక్షరం న్యూస్)**
పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి భరోసాగా ఉంటుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాండ్రాల దాము, గ్రామ శాఖ అధ్యక్షులు చీకట్ల కిష్టయ్య అన్నారు. అక్కన్న పేట మండలంలోని గౌరవెల్లి గ్రామంలో బాధితులైన దమ్ము ఎల్లారెడ్డి రూ:60వేలు, జంగపెల్లి సంతోష్ రూ:60వేలు, అత్తెన లత రూ:48వేలు చెక్కులను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరికి ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చినా ప్రభుత్వం త్వరగా స్పందించి సహకారం అందిస్తుందని అన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లో పోటీ చేయడం వరమని, ఆయన కృషితోనే ఎంతోమందికి మేలు జరుగుతుందని తెలియజేశారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చినా తెలియజేయాలని సూచించారు. ఆరోగ్యం బాగుంటేనే ఏ పనైనా చేసుకోగలమని, అలాంటి ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బైరగోని శ్రీనివాస్, కుంచం కనకయ్య, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు నందారపు సంపత్, గొల్లపల్లి శ్రీనివాస్, గడ్డం బిక్షపతి, బాలయ్య, జంగపల్లి వెంకటమల్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన శాస్త్ర చికిత్స చేసిన డాక్టర్ రాజమౌళి





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)**

**జూన్ 29:**
జనగామ పట్టణంలోని రవళి నర్సింగ్ హోమ్ లో ఆదివారం రఘునాథపల్లి మండలానికి చెందిన ఓ యువతికి అరుదైన శాస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేశారు. గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న యువతిని కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకరాగా కడుపునొప్పిని పరీక్షించిన డాక్టర్ పలు రకాలైన పరీక్షలు నిర్వహించగా కడుపులో పెద్ద కణతి ఉన్నదని గుర్తించారు. రేడియాలజిస్ట్, అనస్థీషియా డాక్టర్ల సమక్షంలో యువతికి శాస్త్ర చికిత్స చేసి కడుపులో నుండి సుమారు 9 కిలోల కనతిని డాక్టర్ రాజమౌళి తొలగించారు. యువతిని ప్రత్యేక వార్డులో పర్యవేక్షిస్తున్నారు. 9 కిలోల కణతిని తొలగించిన డాక్టర్ రాజమౌళిని రోగి బంధువులు ఇతరులు అభినందిస్తున్నారు. ప్రజా వైద్యుడిగా ఎంతో పేరున్న డాక్టర్ రాజమౌళి ఇప్పటికే ఇలాంటివి పలుమార్లు అరుదైన శాస్త్ర చికిత్సలు చేసి రికార్డు నెలకొల్పారు. ఇప్పటికే ఎంతోమంది రోగుల ప్రాణాలను కాపాడిన డాక్టరు మరియు శాస్త్ర చికిత్సను పలువురు కొనియాడుతున్నారు. ఈ శాస్త్ర చికిత్సలో డాక్టర్ రాజమౌళి, మరియు వైద్య బృందం మరియు ఆసుపత్రికి సిబ్బంది అలిసేరి శ్రీనివాస్, మోర్తాల ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ లో ప్రధాని మోదీ ప్రసంగాన్ని వీక్షించిన బీజేపీ హుస్నాబాద్ పట్టణ నాయకులు...

**హుస్నాబాద్/సిద్దిపేట జూన్ 29(అక్షరం న్యూస్)**
మన్ కీ బాత్ లో ప్రధాని మోదీ ప్రసంగాన్ని వీక్షించిన బీజేపీ హుస్నాబాద్ పట్టణ నాయకులు పట్టణంలోని కేబీ కాలనీలోని బీజేపీ సీనియర్ నాయకులు బొనగిరి రవి ఇంటి వద్ద భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి, మన్ కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు బీజేపీ నాయకులతో కలిసి టీవీ లో వీక్షించి, విన్నారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెల భారత దేశ ప్రజలందరిని ఉద్దేశించి మాట్లాడడం జరుగుతుందని, దేశంలోని అనేక విప్లవాత్మక మార్పులు, విజయాలను, అభివృద్ధి పనులను, సమాజం పట్ల స్పృహ, ఉన్న వారిని అభినందిస్తూ మాట్లాడారని తెలిపారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ లో 3 లక్షల మందితో నిర్వహిస్తే, దాంట్లో పాల్గోనడం సంతోషంగా ఉందని, అందరూ యోగాసనాలు వేసి, ఆరోగ్యంగా దృఢంగా ఉండాలని ఆకాంక్షించారు. దేశంలో ధార్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన కైలాస యాత్ర వచ్చే నెల 3వ తేదిన ఉంటుందని, వీలైన వారి యాత్రలో పాల్గొని, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కోరారు. ఇటీవల జగన్నాథ్ యాత్ర బ్రహ్మాండంగా జరిగిందని, భక్తి శ్రద్ధలతో ఆ జగన్నాథ్ను దర్శించుకోవడం



పుణ్యప్రదమని అన్నారు. అంతరిక్ష యాత్రలోకి భారత భారత వైమానిక దళ టెస్ట్ పైలట్, వ్యోమగామి. భారతదేశానికి చెందిన ప్రముఖ వ్యోమగామి రాకేశ్ శర్మ 1984లో రోదసి యాత్ర చేసిన నాలుగు దశాబ్దాల తర్వాత భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు వెళ్లారని, ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు తోట సమ్మయ్య, గాదాసు రాంప్రసాద్, కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, బోడిగే వెంకటేష్, ఆశాడపు శ్రీనివాస్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, బీజేపీ నాయకులు సుంకరి రాజేష్ , బొజ్జ శ్రీకాంత్, చిట్యాల చందు, స్వామి, వార్డు ప్రజలు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా కు పటిష్ట చర్యలు.....

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**ఏఈ అందించిన లేఖ ప్రకారం తహసిల్దార్ ద్వారా ఇసుక కూపన్ జారీ...**
**స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ..**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 (అక్షరంన్యూస్)**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలంలోని కలకోట, బ్రాహ్మణ పల్లి, రాయన్న పేట, ముదిగొండ మండలంలో గంధసిరి, గంగాపురం, పెద్ద మండవ, చింతకాని మండలంలో చిన్న మండవ, మధిర మండలంలో కమ్మంపాడు, చిలుకూరు, నక్కల గరుబు, ఎర్రుపాలెం మండలంలో తక్కెల పాడు, ఇంగాలి, చొప్పకట్లపాలెం, తిరుమలాయపాలెం మండలంలో ముజిడు పురం, హైదర్ సాయి పేట, కూసుమంచి మండలంలో జక్కేపల్లి, తల్లాడ మండలంలో గొల్లగూడెం, వైరా మండలంలో ఖానాపురం, వెప్పలమడక వద్ద ఇసుక రీచ్ లను గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని, ఎటువంటి సీనరేజి చార్జిలు ఉండవని అన్నారు. మండల హౌసింగ్ శాఖ ఏ.ఇ. ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు, ఇంటి నిర్మాణ స్థలం, అవసరమైన ఇసుక వివరాలతో సంబంధిత తహసిల్దార్ కు నిర్ణీత నమూనాలో ప్రతిపాదనలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు.ఏఇ అందించిన ప్రతిపాదనలు ఆధారంగా తహసిల్దార్ లబ్ధిదారులకు కూపన్ జారీ చేస్తారని, ఆ కూపన్ 3 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన కూపన్ ఆధారంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ వే బిల్లు జారీ చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధారులు జిల్లాలో ఏ ఇసుక రీచ్ నుంచైనా తమకు కేటాయించిన ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు. ఇసుక రీచ్ లను స్వశక్తి మహిళా సంఘాలు ..పర్యవేక్షిస్తారని,



లబ్ధిదారులు వారికి కేటాయించిన మేర మాత్రమే ఇసుక లోడు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇసుకను కేవలం మనుషులు మాత్రమే లోడ్ చేయాల్సి ఉంటుందని ఎటువంటి మేషినరీ వాడకం అనుమతి లేదని అన్నారు.ఎడ్ల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని, ఉదయం 6.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక తరలింపు చేయాలని, రాత్రి వేళలో ఇసుక తరలింపుకు అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. ఇట్టి సదుపాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బిల్లా శ్రీదేవికి ఇంటర్నేషనల్ అవార్డు

**– హర్షం వ్యక్తం చేసిన స్వచంద సంస్థల ప్రతినిధులు**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం ఎన్టీపీసీలోని అన్నపూర్ణ కాలనీకి చెందిన బిల్లా శ్రీదేవి సామాజిక సేవలో చురుకైన పాత్ర పోషిస్తూ, మహిళలకు స్ఫూర్తిగా నిలిచారని అభినందిస్తూ... ఇటీవల హైదరాబాద్ లో స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో సంస్థ 'భారతీయ నారిశక్తి ఇంటర్నేషనల్ అవార్డ్' తో బిల్లా శ్రీదేవిని ఘనంగా సత్కరించింది. అంతర్జాతీయ అవార్డు అందుకున్న బిల్లా శ్రీదేవిని స్వచంద సంస్థల ప్రతినిధులు గోలివాడ చంద్రకళ, మద్దెల దినేష్, కంది సుజాత, ఇందారపు సునీత, జక్కెన శ్రీలత, గాదం సరిత, జమున, వనిత, కొండు రమ, మమత, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో బిల్లా శ్రీదేవి మరిన్ని ఉత్తమ అవార్డులను అందుకోవాలని ఆకాక్షించారు.

## దుర్గం ప్రమీల నగేష్ దంపతుల సేవలు స్ఫూర్తిదాయకం

**కవి, రచయిత స్నేహ సాహితీ గ్రంథాలయ నిర్వాహకులు ఏలేశ్వరం వెంకటేష్**



**జ్యోతి నగర్ఎన్ టి పి సి, జూన్ 29: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల– నగేష్ దంపతుల సేవలు స్ఫూర్తిదాయకమని ప్రముఖ కవి రచయిత స్నేహ సాహితీ గ్రంథాలయ నిర్వాహకులు ఏలేశ్వరం వెంకటేశ్ అన్నారు. ఇటీవల దుర్గం ప్రమీల– నగేష్ దంపతులు ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో నూతనంగా ప్రారంభించిన సమతా గ్రంథాలయానికి ఆయన కొన్ని పుస్తకాలను బహుమతిగా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గం ప్రమీల– నగేష్ దంపతులు ప్రజల్లో జ్ఞానాన్ని పెంపొందించే దిశగా వారి ఇంటినే లైబ్రరీకి కేటాయించి స్ఫూర్తివంతమైన ఆదర్శవంతమైన పనిని చేపట్టారన్నారు. నిత్యం బాల బాలికలు గ్రంథాలయానికి వచ్చి చదువుకునే విధంగా ప్రోత్సహిస్తూ, గ్రంథాలయానికి వస్తున్నటువంటి విద్యార్థులకు ప్రతిరోజు ప్రోత్సాహక నగదు బహుమతిని ఇస్తూ వారి ఆలోచన పుస్తక పఠనం వైపు మళ్లించే విధంగా ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ స్నేహ సాహితీ గ్రంథాలయం తరపున కొన్ని పుస్తకాలను విరాళంగా వస్తున్నట్లు తెలిపారు. అక్కడి పరిసర ప్రాంతపు యువత విద్యార్థినీ విద్యార్థులు పెద్దలు అందరూ చదువుకునే విధంగా వారు చూడాలని తెలిపారు. అనంతరం దుర్గం నగేష్ మాట్లాడుతూ తమను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ,నేడు సమత గ్రంథాలయానికి పుస్తకాలని బహుకరించిన ఏలేశ్వరం వెంకటేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని భవిష్యత్తులో కూడా ఎల్లప్పుడూ ఇదే విధంగా అండగా ఉండాలని ఆకాంక్షించారు.

## రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మైసమ్మ బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహణ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఆషాఢమాస మైసమ్మ బోనాలు అత్యంత భక్తిశ్రద్ధలతో మరియు శోభాయమానంగా నిర్వహించారు.లిఈ ఉత్సవంలో ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి మనాలి రాజ్ ఠాకూర్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారులి. అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ వాయిద్యాల మధ్య సాగిన ఈ వేడుక స్థానిక మహిళా నాయకుల్లో ఉత్సాహాన్ని కలిగించింది.ఈ సందర్భంగా డివిజన్ స్థాయి నాయకులు, మహిళ అధ్యక్షురాలు, యువత నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మహిళలు సంప్రదాయ వేషభూషలతో హరిదాసు, పతాలు, కోలాటాలతో అమ్మవారి సేవలో నిమగ్నమయ్యారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు ఎంఎల్ఏ కుటుంబం తరపున ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మహిళా విభాగం సభ్యులకు మరియు కార్యకర్తలకు మనాలి రాజ్ ఠాకూర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆషాఢమాసం శుభతిథిలో స్థానిక సంప్రదాయాలను పాటిస్తూ ప్రజల అభ్యున్నతిని కోరుకుంటూ జరుపుకున్న మైసమ్మ బోనాలు నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు.

# అహర్నిశలు శ్రమించే నాయకుడు

## బండారి కనకయ్య... నేడు ఎన్టీపీసీలో పదవీ విరమణ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్లో కార్మిక నాయకుడిగా 35 సంవత్సరాలు సుదీర్ఘంగా పనిచేసిన బండారి కనకయ్య సోమవారం పదవి విరమణ పొందుతున్నారు. ఎన్టిపిసి రామగుండంలో ఉద్యోగం జీవితం ప్రారంభం నుంచి కార్మిక నాయకుడిగా మంచి క్రీడాకారుడుగా గుర్తింపు పొందారు. తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీలో వాటి అనుబంధ కార్మిక సంఘాలలో పనిచేసిన బండారి కనకయ్య రెండుసార్లు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శిగా పదవీకాలం పూర్తి చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా కూడా ఆయన నాలుగైదు సార్లు ఎన్నికై కార్మిక హక్కుల సాధనలో ముందున్నారు. ఉద్యోగ జీవితం తర్వాత ఏదో ఒకటి చేయాలనే తపన ఆయనను రాజకీయ నాయకుడిగా కార్మిక నాయకుడిగా ఎదిగేలా చేసింది. బండారి కనకయ్య ప్రస్తుతం తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం బి ఎం ఎస్ రామగుండం అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. సామాజిక సేవలోనూ, కార్మిక హక్కుల పరిరక్షణలోనూ ఆయన పాత్ర ప్రశంసనీయం.రాజకీయ జీవితంలో విశేష అనుభవం కలిగిన కనకయ్య , నేతకాని మహర్ హక్కుల రక్షణ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా, తెలుగు దేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా, అలాగే ఎన్టీపీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా తెలుగుదేశం పార్టీ టి ఎన్ టి యు స జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. ఎనిమిది సంవత్సరాల క్రితం ఐఎన్టీయూసీలో చేరి గుర్తించాలి ఎన్నికల్లో గెలుపు కోసం విశేష కృషి చేసిన ఆయనకు ప్రధాన కార్యదర్శి పదవి లభించింది. గుర్తింపు యూనియన్ లో ఎంతో కీలకమైన ప్రధాన కార్యదర్శి పదవి ఆయన రెండుసార్లు చేశారు.
వారి సేవలకు గుర్తింపుగా అనేక పురస్కారాలు లభించాయి:
2013లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రదానం చేసిన దళిత రత్న అవార్డు
2019లో ఐఎన్టియూసీ నుండి శ్రామిక శక్తి అవార్డు
2023లో థాయ్‌లాండ్ దేశం నుండి అంతర్జాతీయ బౌద్ధ రాయబారిగా గుర్తింపు



ఘానా దేశంలోని వెబ్బిక్ యూనివర్సిటీ నుండి సోషియల్ సర్వీసెస్ పై డాక్టరేట్పుస్తకాల పఠనంలో ఆసక్తి కలిగిన కనకయ్య , వాలీబాల్ క్రీడలోనూ ప్రతిభ కనబరిచారు. వివిధ స్థాయిల్లో జిల్లాలు, రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో ఎన్టీపీసీ రామగుండం మరియు సౌత్ ఇండియా జట్లకు కెప్టెన్గా వ్యవహరించారు. గత ఎన్నికల్లో ధర్మపురి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడానికి ఆయన దరఖాస్తు కూడా చేసుకున్నారు. పదవి విరమణ తర్వాత రాజకీయాల్లో పనిచేస్తానని బిఎంఎస్ కార్మిక నాయకుడిగా కాంట్రాక్ట్ కార్మికులకు సేవ చేస్తానని ఈ సందర్భంగా బండారి కనకయ్య తెలిపారు. తన సుదీర్ఘ ఎన్టిపిసి ఉద్యోగ జీవితంలో సహకరించిన తోటి ఉద్యోగులు కార్మిక సంఘాల అగ్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా

## జాటోత్ ప్రేమ్ సింగ్,ఎన్ వి రాకేష్...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 (అక్షరంన్యూస్)**
ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్ జూన్ 28న ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కౌన్సిల్లో నూతన కార్యవర్గన్ని ఎన్నుకున్నారు. వీరిచేత సంఘం కార్యదర్శి వి అజయ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులు జాటోత్ ప్రేమ్ ప్రేమ్ సింగ్ రాంక్య తండా రఘునాథపాలెం మండలం , ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ కామేపల్లి మండలం,ఉపాధ్యక్షులు సిహెచ్ ధరణి కృష్ణ,ఖమ్మం బల్లేపల్లి,సంగం అరుణ్ కుమార్ సత్తుపల్లి మండలం,సహాయ కార్యదర్శులు జిక్కుల భరత్ ఖమ్మం బల్లేపల్లి, రాపోలు కృష్ణ ఎల్లన్న నగర్ కొణిజర్ల మండలం,కోశాధికారి తోట రమేష్ కాశిరాజుగూడెం రూరల్ మండలం సభ్యులుగా ఇస్లావత్ రమేష్ రాంక్య తండా రఘునాథపాలెం మండలం,మక్కా రవీందర్,గోడ్డెటి అశోక్ ఖమ్మం నగరం, మామిడాల వెంకటేష్ పోలిశెట్టి గూడెం,మాలాది వెంకటేష్ కాశిరాజు గూడెం,మాలాది చిన్న ఉపేందర్ కాశిరాజు గూడెం రూరల్ మండలం,కొత్త రమేష్ పొన్నెకల్ ఖమ్మం రూరల్ మండలం, పరికపల్లి మధు తిరుమలాయపాలెం మండలం నుండి ఎన్నికైనారు.జూలై 27న హైదరాబాద్ లో జరిగేద పి వై ఎల్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమసింగ్, ఎన్ వి రాకేష్ పిలుపు నిచ్చారు. ఈ కౌన్సిల్ లో యువకుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలను నిషేధించాలని ప్రైవేట్,కార్పొరేట్ హాస్పటల్లో అధిక ఫీజులను అరికట్టాలని ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలుపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని యువకులకు గ్రంథాలయాలను నెలకొల్పాలని యువజనుల సమస్యలపై భవిష్యత్ ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు.




## గోదావరిఖని శ్రీనగర్ కాలనీలోని వైభవ్ టవర్స్

# నాలుగో అంతస్తులో అగ్నిప్రమాదం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని మల్కాపూర్ రోడ్ లోని రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎదురుగా ఉన్న శ్రీ వైభవ్ టవర్స్ అపార్ట్మెంట్ నాలుగవ అంతస్తులోని చివరి ఫ్లాట్ లో అగ్ని ప్రమాదం జరిగింది. సింగరేణిలో పనిచేసే యాదగిరి రావు అతని భార్య ఇంట్లో ఉండగానే ఈ ప్రమాదం జరిగింది. నల్లని పొగలు కమ్ముకోవడంతో యాదగిరిరావు బయటికి వచ్చి బెడ్ రూమ్ లో ఉన్న అతని భార్యను కూడా బయటకు తీసుకొచ్చాడు. పొగ పీల్చడం వల్ల వారు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. వారి సింగరేణి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అగ్ని ప్రమాదం సమాచారాన్ని అగ్నిమాపక శాఖ వారికి అందించగా హుటా హుటిన వారు తరలివచ్చి గదుల్లోపల మంటలను ఆర్పే శారు. అప్పటికే రెండు రూముల్లో ఉన్న ఫర్నిచర్ బెడ్ దుస్తులు ముందు రూమ్ లో ఉన్న టీవీ అగ్నికి ఆహుతి అయ్యాయి. చుట్టుపక్కల ఉన్న ఫ్లాట్ల వారు వెంటనే ఆ ఇంటికి వచ్చి నీళ్లతో కొద్దిసేపు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనేది ఇప్పటివరకు స్పష్టంగా తెలియడం లేదు. ఏసీ వద్ద మంటలు అంటుకొని ఉంటాయని కొందరు కరెంటు షార్ట్ సర్క్యూట్ జరిగిందని మరికొందరు అంటున్నారు. ఈ ప్రమాద సంఘటనతో అపార్ట్మెంట్లోని వివిధ వర్గాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.





## ఆద్యంతం అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - మధురానుభూతిని కలిగించేది విద్యార్థి దశ



**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 29 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004-05లో పదోతరగతి విద్యాభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. 20 సంవత్సరాల క్రితం విడిపోయిన విద్యార్థిని, విద్యార్థులు ఒకే చోట కలిసి తమ జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా 20 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకొని రోజంతా గడిపారు. విద్యబుద్ధులు నేర్పిన ఇద్దరు గురువులు, విద్యను అభ్యసించిన ముగ్గురు మిత్రులు అకాల మరణం చెందడంతో వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. తమపై విద్యార్థుల ప్రేమాభినాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయులను పూలదండలతో శాలువలతో సన్మానించి, మెమంటోలతో ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలను పొందారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు శ్రీనివాస్, దేవందర్ రెడ్డి, బాపురెడ్డి, రాయమల్లు, భరత్ రెడ్డి, పద్మజా, సునీత పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## భయంతోనే బిఆర్ఎస్ మీడియాపై దాడులు చేస్తుంది..

### వీరంశెట్టి సీతారాములు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29/ వైరా (అక్షరంన్యూస్)**

బిఆర్ఎస్ పార్టీ భయంతోనే మీడియాపై దాడులు చేస్తుందని వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు అన్నారు. మహా న్యూస్ టీవీ ఛానల్ ఆఫీస్ పై దాడి చేయటాన్ని ఆయన ఆదివారం ఖండించారు. ఈ సందర్భంగా వీరంశెట్టి సీతారాములు మాట్లాడుతూ మహా టీవీ న్యూస్ ఛానల్ కార్యాలయం పై దాడి చేయడం చాలా హేయమైనా చర్య అని సమాజంలోని సమస్యలను వాస్తవాలను నిజాలను ప్రజలకు నిర్భయంగా చెప్పే మీడియాపై దాడి చేయడం సమంజసం కాదని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వీరంశెట్టి సీతారాములు అన్నారు

## సి హెచ్ ఓ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన గంటే భాస్కర్ ను సన్మానించిన..

### మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, సీనియర్ జర్నలిస్ట్ ఎండీ. బహుదూర్



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన గంటే భాస్కర్ ను ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, సీనియర్ జర్నలిస్ట్ ఎండీ బహుదూర్‌లి ఆదివారం ఖమ్మం లోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో జరిగిన పదవి విరమణ కార్యక్రమంలో వారు పాల్గొని భాస్కర్ రావు దంపతులని శాలువాలతో సన్మానించి సత్కరించడం జరిగింది. తల్లాడ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించారని, కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ శ్రీనివాసరావు, అనుమోలు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రెండు లారీలు ఢీకొని...లారీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి ప్రధాన కాలువ లోకీ దూసుకుపోయింది. ..

### ప్రమాదంలో లారీ డ్రైవర్ కు గాయాలు...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29/ వైరా (అక్షరంన్యూస్)**





వైరా మండలం సోమవరం గ్రామం సమీపంలో రెండు లారీలు ఢీకొని ముందున్న లారీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి వైరా రిజర్వాయర్ ప్రధాన కాలువ లోకీ దూసుకుపోయింది. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు గాయాలు అయ్యాయి.. దీంతో త్రుటిలో ప్రమాదం తప్పిందని ఊపిరిపిల్చు కున్నారు. రాజమండ్రి నుంచి జగ్గయ్యపేట వెళున్న రెండు లారీలు సోమవరం గ్రామం ఆంజనేయ స్వామి దేవాలయం రిజర్వాయర్ ప్రధాన కాలువ సమీపంలో ప్రమాదవశాత్తు ఒకదాని వెనుక మరో లారీ ఢీకొనడంతో ప్రమాదవశాత్తు ముందున్న లారీ కాలువలోకి దూసుకుపోయింది ప్రమాదంలో లారీ డ్రైవర్ కు గాయాలయ్యాయి ప్రమాద సంఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు.

# ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

### నూతన రేషన్ కార్డులు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**ఓదెల/ పెద్దపల్లి జూన్29(అక్షరం న్యూస్)**



ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని కార్యకర్తలు నాయకులు ఇంటింటికి తిరిగి లబ్ధిదారులను గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం అందజేయాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఆదివారం ఓదెల మండలంలోని లక్ష్మీ ప్రసన్న కళ్యాణ మండపంలో నూతన రేషన్ కార్డులు మరియు కల్యాణ లక్ష్మి చెక్కులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగాఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అదేవిధంగా రవాణా సౌకర్యం రేషన్ కార్డులు పెన్షన్లు అత్యధికంగా ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు రేషన్ కార్డుల పంపిణీ ..ప్రజా ప్రభుత్వంలో మండలంలోదాదాపు 22 గ్రామాలలో 235 నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు ఇచ్చినందుకు సంతోషంగా ఉందని ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం తీసుకునేందుకు అవకాశం కల్పించామని వెంటనే నూతన రేషన్ కార్డులకు కూడా బియ్యం అందజేయాలని

స్థానిక రేషన్ షాప్ డీలర్లను ఆదేశించారు

కల్యాణ లక్ష్మి చెక్కులు ..ప్రతి ఆడపిల్ల పెళ్లి చేసిన ప్రతి తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి ఒక వరమని ఈ సందర్భంగా 27 కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు అందించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు ఈ చెక్కుల విలువ 27.03.132 రూపాయల విలువ అని ఎమ్మెల్యే అన్నారు ప్రజల ఆరోగ్య కోసం సీఎం రిలీఫ్ ఫండ్ పేదవాడి ఆరోగ్యానికి శ్రీరామరక్ష ..ఈ సందర్భంగా దాదాపు 52 మంది లబ్ధిదారులకు 19.70.500 రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబాలకు అందించి వాళ్ళ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచే విధంగా చేశామని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు 200 కోట్లతో గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం..దేవిధంగా మండల అభివృద్ధికి దాదాపు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం కోసం గ్రామానికి ఒక లింకు రోడ్లను ఏర్పాటు చేస్తూ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు మంచినీటి సౌకర్యం కోసం 90 కోట్లు .. ఓదెల గ్రామానికి మంచినీటి సౌకర్యం కోసం 90 కోట్లు మంజూరు చేశామని గత ప్రభుత్వం ఆయంలో గ్రామంలో ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ ని కూలగొట్టి దాన్ని నూతన నిర్మాణానికి నోచుకోలేదని దాని ద్వారా ఓదెల గ్రామ ప్రజలకు తాగినీటి సమస్య తీవ్రమైందని దాన్ని వెంటనే పరిష్కరిస్తూ 90 కోట్ల రూపాయలతో రెండు మంచినీటి వాటర్ ట్యాంకులు నిర్మించేందుకు నిధులు తెచ్చామని అన్నారు అదేవిధంగా పోత్కపల్లి ఓదెల మడక ఇందుర్తి గ్రామాలకు మానేటి వాగు నీటి ద్వారా మంచినీటి అందిస్తామని ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలు నెరవేర్చుకోవడం జరిగిందని ఇక కొద్ది రోజులలోనే మానేరు త్రాగునీరు ఈ గ్రామాల ప్రజలకు అందుతాయని దానిద్వారా త్రాగునీరు సమస్య పూర్తిగా తీరుతుందని అన్నారు గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రజల వద్దకు వెళ్లాలిగ్రామాలలో ఉన్న నాయకులు ప్రతి ఇంటింటికి తిరిగి రేషన్ కార్డు పెన్షన్ ఇల్లు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనేదాన్ని సర్వే చేయాలని ఎమ్మెల్యే



ఆదేశించారునాయకులు కార్యకర్తలు ..గ్రామంలో ఉన్న ప్రతి నాయకుడు ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ఆ ఇంటిలో రేషన్ కార్డులు ఉన్నాయా ఇందిరమ్మ ఇల్లు వచ్చిందా పెన్షన్ వస్తుందా అని పూర్తి గా సర్వే చేసి ఇంకా ఏమన్నా అవసరం ఉంటే పూర్తి వివరాలు స్థానిక తాసిల్దార్ అందించాలని అదేవిధంగా నేను కూడా ఆర్డీవో మరియు కలెక్టర్ తో మాట్లాడి పరిష్కరిస్తామని అన్నారు ఈ నేపథ్యంలో నాయకులు సర్వే చేసే క్రమంలో నాయకులు మీ నీళ్లు మీరే తాగాలి మీ చాయ్ మీరే తాగాలి అని అన్నారు రేషన్ కార్డ్ పేరుతో కానీ పెన్షన్ పేరుతో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కానీ ప్రజల దగ్గర ఏదైనా ఆశించినట్టు నా దృష్టికి వస్తే ఆ సమస్య వేరే లాగా ఉంటదని హెచ్చరించారు ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా పనిచేయాలని ఇలా చేయడం వల్ల మీకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అన్నారు

అదేవిధంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కూడా పెన్షన్ వచ్చే విధంగా చూడాలని సింగరేణి ఉద్యోగం అనగానే మీకు పెన్షన్ రాదు రేషన్ కార్డు రాదు అనే భావన పోవాలని కుటుంబ స్థితిగతులు చూసి ఏది అవసరమో అది వాళ్లకు వర్తింపజేయాలని అన్నారు

ఈ యాసంగిలో రైతులు పండించిన సన్నగండ్లకు 500 బోనస్ తో ఈ నాలుగైదు రోజుల్లోనే అకౌంట్లో జమ అవుతాయని అన్నారు అత్యధికంగా సన్నబడ్లకు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని దానికి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపాలని అన్నారు అదేవిధంగా రైతులందరికీ రైతు భరోసా ప్రతి ఒక్క రైతు అకౌంట్లో ఎకరానికి 12,000 వేల చొప్పున ఏసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అని అన్నారు దానికి మనమందరం కృతజ్ఞత తెలుపాలని కోరార

ఈ కార్యక్రమంలో తశిల్దార్ దిరాజ్ కుమార్. రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మహేష్ గౌతమ్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మరియు సింగిల్ విండో చైర్మన్, ఆళ్ల సుమన్ రెడ్డి, రెడ్డి రజినీకాంత్, గోపు నారాయణ రెడ్డి, ఆకుల మహేందర్, చింతరెడ్డి విజేందర్ రెడ్డి, పిట్టల రవి, చికట్ల మండయ్య, గుండేటి మధు, నాగపూరి రవి, పుప్పాల శెంకర్, చొప్పరి రాజయ్య గుండేటి ఐలయ్య యాదవ్, బైరి రవి గౌడ్, అంకం రమేష్, నిర్ల శ్రీనివాస్, సిరిశెట్టి రాహుల్, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ అంబాలా కొమురయ్య, బొంగేని శ్రీనివాస్,డైరెక్టర్లు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు రేషన్ షాప్ అసోసియేషన్ మండల అధ్యక్షులు మద్దెల నరసయ్య సభ్యులు బిక్కు నాయక్ నాగరాజు ఓదెలు తుంగాని శ్రీనివాస్ తోపాటు వివిధ గ్రామాల రేషన్ డీలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన...

### ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స, నేత్ర శస్త్ర చికిత్స శిబిరమును ప్రారంభించిన..

### ఎమ్మెల్యే డా"తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**భద్రాద్రి కొత్తగుడెం జిల్లా జూన్ 29( అక్షరంన్యూస్)**



ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స మరియు ఉచిత నేత్ర శస్త్ర చికిత్సా శిబిరములను ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయంఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన క్లబ్ జటావు, వికాస తరంగిణి వార్ల అధ్వర్యంలో యంఎన్ జె కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ వారి బృందము 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ బృందం వార్ల సహకారంతో నేడు భద్రాచలంలోని కూనవరం రోడ్ నందు గల మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స మరియు నేత్ర శస్త్ర చికిత్స శిబిరమును డా"తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్యే భద్రాచలం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ప్రారంభించారు .ఈ శిబిరంలో ముందుగా ఎమ్మెల్యే డా"తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం గిరిజన ప్రాంతంలో కంటి చూపు తక్కువతో చాలా మంది బాధపడుతున్నారని, అదే విధంగా గర్భకోశ వ్యాధులు, రొమ్ముల్లో గడ్డలతో మహిళలు బాధపడుతున్నారని ఇటువంటి పేద ప్రజల, ఆదివాసీ గిరిజనుల ఆరోగ్యం సంరక్షించేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ల బ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిబిరములు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, స్వచ్ఛంద సంస్థల సేవలను అభినందించినారు. అనంతరం ఈ శిబిరంలో జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరము నిర్వహించుటకు యంయన్ క్యాన్సర్ ఆసుపత్రి వారు, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారు ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలం మారుమూల ప్రాంతాలకు వారి బృందాలను పంపించడం అభినందనీయమని కొనియాడారు. భద్రాచలం డివిజన్లో పుట్టుకతో వచ్చు రక్తహీనత, సికిల్సెల్ ఎనిమియా. తలసేమియా వ్యాధిని పూర్తిస్థాయిలో పరీక్షలు చేసి, రక్తదాన శిబిరములను నిర్వహించి, ఈ వ్యాధులను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రణాళిక చేపడతామని తెలిపినారు. అదే విధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు. ఈ శిబిరంలో డా.ఎస్.ఎల్.కాంతారావు.. డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ డా" యం. శ్రీనివాసులు- డైరెక్టర్ యంఎన్ క్యాన్సర్ ఆసుపత్రి, డా". జి, కృష్ణారెడ్డి- ఆంధ్ర మహిళా సభ ఆసుపత్రి సూపరింటెండెంట్ వార్ల సహకారంతో ఈ శిబిరం నిర్వహించగలిగామని, వారికి ధన్యవాదాలు తెలుపుతూ, మారుతి నర్సింగ్ కాలేజి విద్యార్థినులు, సిబ్బంది 210 గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి సర్వే జరిపినారని తెలియజేశారు. ఈ శిబిరములో నేడు 650 మందిని కంటి చూపు తక్కువగా ఉన్న వారిని పరీక్షించి, 326 మందిని కేటరాక్ట్ కంటి ఆపరేషన్ల కొరకు ఎంపిక చేసినట్లు తెలిపారు. అదే విధంగా 17 మంది పురుషులలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కొరకు పరీక్షించారని, 92 మంది మహిళలో గర్భకోశ వ్యాధులతో బాధపడుతున్న వారిని పరీక్షించి క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కొరకు పరీక్షలు నిర్వహించినారని, 16 మందికి మామోగ్రఫీ పరీక్షలు నిర్వహించి బ్రెస్టు క్యాన్సర్ నిర్ధారరణ కొరకు పరీక్షలు నిర్వహించినారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.దామోదర్రావు, ఆర్డీవో భద్రాచలం డా"యస్. వెంకటపుల్లయ్య, యంవిఐ భద్రాచలం, డా"ఎస్.ఎల్.కాంతారావు, బఆర్సెఎస్ జిల్లా కోఆర్డినేటర్, ఎ.జగదీష్, డా"బి. సుబ్బరాజు, డా" వి. జయభారతి, చారుగుళ్ళ శ్రీనివాస్, యస్.ఎన్.వి. రామారావు, డా"యం. మధు మోహన్ రెడ్డి, క్యాన్సర్ నిపుణులు, డా"పి, ప్రజ్ఞా, క్యాన్సర్ నిపుణులు, శ్రీమతి కమలా రాజశేఖర్, నక్కా వెంకన్న యాదవ్, టి.సిద్ధులు, జిఎస్ శంకర్రావు, కె.అబ్రహం, వి. కామేశ్వరరావు, బోగాల శ్రీనివాసరెడ్డి, బి.వెంకటరెడ్డి, ఆది, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కమ్మ జన సేవా సమితి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి ...

## కొండబాల కోటేశ్వరరావు

### సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలి..

### మాజీ ఎమ్మెల్యే కొండబాల

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29/ వైరా (అక్షరంన్యూస్)**



వైరా నియోజకవర్గ కేంద్రంలో కమ్మ జనసేవా సమితి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య సమన్వయకర్తలు మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కమ్మ జనసేవా సమితి ఫౌండర్ అడపా అప్పారావు ప్రముఖ న్యాయవాది కాటంనేని రమేష్ మందా డపు మధుసూదన్ రావు ఈ ఐదుగురు సమన్వయంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమ్మ జన సేవా సమితి కళ్యాణ మండపం అధ్యక్షులుగా కట్టా కృష్ణార్జున రావు ఉపాధ్యక్షులుగా మేదరమెట్ల శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా చింత నిప్పు రాంబాబు జాయింట్ సెక్రటరీగా సూర్యదేవర శ్రీధర్ కోశాధికా ఏనుగు హనుమంతు రావులను ఎన్నుకున్నారు కార్యవర్గ సభ్యులుగా మరి కొంతమందిని ఎన్నుకున్నారు గౌరవ సలహా మండలి అధ్యక్షులుగా రామనేని రామస్వామి చింతనిప్పు వెంకటయ్య దామా వీరయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ కమ్మ జన సేవా సమితి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్మ జన సేవా సమితి నిర్వాహకులు కట్టా కృష్ణార్జున రావు మేదరమెట్ల శ్రీనివాసరావు చింత నిప్పు రాంబాబు చింతనిప్పు వెంకటయ్య శ్రీరామ నేని రామస్వామి రాంపూడి రోశయ్య అడపా రామకోటయ్య చింత నిప్పు మురళీధర్ రావు వాసిరెడ్డి రమేష్ కమ్మ జన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి.. నిరుపేద వైశ్యులం ఆదుకుంటాం...

### జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు ఆర్యవైశ్య మండల సభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ సభా అధ్యక్షత నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు ఘనంగాసన్మానించారుకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ తక్షణ మాజీ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు దోసపాటి సంధ్యారాణి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రథమ ఉపాధ్యక్షులుఅభినందించారు ఈ సందర్భంగా పసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులు అందరు ఏక్యంగా ఉండి పోటీచేసి మన ఆర్యవైశ్యులుఏ పార్టీ నుండి పోటీ చేసిన పార్టీలకతీతంగా మన సభ్యుల గెలుపు కోసం కృషి చేయాలి అలాగే ఎవరైనా పేద ఆర్యవైశ్యులు ఉన్నట్లయితే వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని తమ ప్రసంగంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి రాపట్టణ అధ్యక్షుడు ధారా వెంకటకృష్ణ మహిళా మండలాధ్యక్షురాలు బొగ్గవరపు సునీత ఆర్యవైశ్య సంఘం నాయుకులు వారి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి సత్యంబాబు, నూకల ప్రసాదరావు వెంకట సుబ్బారావు, చక్రధరరావు, మిట్టపల్లి వెంకటరమణ,గజ్జల కృష్ణమూర్తి, సముద్రాల మురళీకృష్ణ, కొల్లా రాంబాబు, చల్లా వెంకటరమణ, జిల్లా అవినాష్, బోనాల సాయి నిఖిల్, తెల్లాకుల సందీప్, విజయ్ కుమార్, యంద్రపూడి శివశంకర్, ఆర్యవైశ్య యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పురావూరి శబరి నాథ్, యువజన సంఘం మండల అధ్యక్షుడు వెంకట సుజిత్ , కొమిరిశెట్టి శ్రీధర్, వేముల కిషోర్, కటకం శివకృష్ణ, నూకల అన్నపూర్ణ, కొదుమూరి భాగ్యలక్ష్మి, రాయల రోజా, రాయల అన్నపూర్ణ, గజ్జల మాణిక్యమ్మ, వనమా మణి కుమారి, మిట్టపల్లి మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# చేతులు మట్టిలో... హృదయం భారత దేశంతో" .. సీఐఓ దేశవ్యాప్తంగా ఉద్యమం...

### చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ( సిఐఓ)

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 (అక్షరంన్యూస్)**





దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేక పర్యావరణ ఉద్యమాన్ని ప్రారంభించింది. దీని పేరు “చేతులు మట్టిలో %-% హృదయం భారతదేశంతో”. ఈ ఉద్యమం కింద 2025 జూన్ 25 నుంచి జులై 26 వరకు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది పిల్లలతో 10 లక్షల చెట్లు నాటించి వాటిని సంరక్షించడం సిఐఓ లక్ష్యంగా పెట్టుకుందని జమాఅతె ఇస్లామీ హింద్ ఖమం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అన్నారు . జమాఅతె ఇస్లామి హింద్ స్థానిక కార్యాలయంలో పిల్లలతో కలిసి ఉద్యమ లోగో మరియు పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇస్లామిక్ విలువల ఆధారంగా పిల్లల సమగ్ర వికాసాన్ని లక్ష్యంగా పెట్టుకున్న జాతీయ సంస్థ అయిన సిఐఓ , ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత వంటి విలువలు బాల్యంలోనే అలవడాలి అని విశ్వసిస్తుంది. చెట్లు నాటడం ద్వారా పిల్లల్లో దేశభక్తి, పర్యావరణ భద్రత, సేవా భావం పెరుగుతాయని ఈ ఉద్యమం నమ్ముతుంది. ఈ ఉద్యమం వెనుక ఉన్న ఆలోచన స్పష్టంగా ఉంది – భూమి వేడెక్కుతోంది, వృక్షావృక్షాలు తగ్గిపోతున్నాయి, గాలి నాణ్యత దిగజారుతోంది. వనాలు మాయమవుతుండటం వలన వాతావరణ మార్పులకు మన రక్షణ తగ్గిపోతోంది. ఈ పరిస్థితుల్లో పిల్లలు మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించగలరని సిఐఓ నమ్ముతుంది. చెట్టు నాటినప్పుడు అది పిల్లలకు జీవితాంతం బాధ్యత, ప్రేమ, సహనతను నేర్పే ఒక గొప్ప పాఠమవుతుంది. ఈ ఉద్యమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పిల్లలు తమ పాఠశాలలు, మదర్సాలు, మసీదులు, పార్కులు మరియు ఇంటి ముందు చెట్లు నాటనున్నారు. ప్రతీ చిన్నారి తన చెట్టుకు ఒక పేరు పెట్టి, దానిని స్నేహితులాగా సంరక్షించేందుకు ప్రోత్సహించబడతాడు అన్నారు ఈ ఉద్యమానికి మద్దతుగా గ్రీన్ ప్లెడ్జ్, శుక్రవారం నాడు ప్రసంగం ద్వారా ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించును , కళా పోటీలు, కవితల పోటీలు, స్టోరీ టెల్లింగ్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. పిల్లలు తమ ప్రయత్నాలను వీడియోలు, రీల్స్ రూపంలో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తాము. ఈ ఉద్యమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి సిఐఓ ప్రభుత్వ విభాగాలతో కలిసి పని చేస్తోంది. ఆరోగ్యవంతమైన మొక్కల్ని ఉచితంగా అందించడం, నాటేందుకు స్థలాలు గుర్తించటం, మొక్కల రకాలు మరియు జంతు జీవంపై విద్యా వనరులు అందించడం, మొక్కల సంరక్షణకు అవసరమైన సహకారం ఇవ్వడం వంటి అంశాల్లో భాగస్వామ్యం చేసుకుంటోంది. పిల్లల ఉత్సాహాన్ని పెంచేందుకు, ఈ ఉద్యమంలో భాగంగా కొన్ని స్ఫూర్తిదాయక నినాదాలు ప్రకటించబడ్డాయని అన్నారు.

– “ప్రతి చిన్నారి చెట్టు నాటితే –పచ్చదనంతో ప్రపంచం వికసిస్తుంది!”

– “ఒక ఆకుతో నవ్వండి – ప్రతి రోజు పచ్చదనంతో నిండిపోతుంది!”

– చెట్టు నాటండి – భూమిని రక్షించండి – గర్వంగా జీవించండి! చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ అందరిని – విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు మరియు మతపరమైన నాయకులని ఈ ఉద్యమంలో పాల్గొని మీరు కూడా “ట్రీ హీరో” మరియు “గ్రీన్ చాంపియన్” గా మారండని విజ్ఞప్తి చేస్తామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మీడియా సంస్థలు, విద్యా సంస్థలు, పౌరసంఘాలు మరియు పర్యావరణ కార్యకర్తలు ఈ ఉద్యమానికి తోడ్పాటు అందించాలని సిఐఓ కోరుతోంది. ఒక్కో చిన్నారి ఒక్క చెట్టు నాటినా –10 లక్షల చెట్లు దేశాన్ని పచ్చగా మార్చగలవు. చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (సిఐఓ) అనేది చిన్నారుల కోసం, చిన్నారుల ద్వారా, పెద్దల పర్యవేక్షణతో నడిచే జాతీయ స్థాయి సంస్థ. ఇది ఇస్లామిక్ విలువల ఆధారంగా పిల్లల్లో మంచి నైతికత, విద్యా శ్రేష్టత, సామాజిక చైతన్యం మరియు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ , నార్త్ అధ్యక్షురాలు హుస్నేన్ బి , ఈస్ట్ అధ్యక్షురాలు ఫైజా ఇరమ్ , సౌత్ అధ్యక్షురాలు నాజియా తబస్సుం ,వెస్ట్ అధ్యక్షురాలు ఫర్జానా , సభ్యులు సమీనా కౌసర్, జహిరా , నస్రీన్ , నసీమున్నిసా , అబిదా సల్మా , అఫ్‌రోజ్, హాజిరా, నూరీ అఫ్షు ,షాజియా, సబిహే , ఫర్జానా, సీమా , ఫాతిమా, సీమ అతహర్, సల్మ అఫ్ రోజ్, నూర్జహన్, షభానా మహిళలలు, పిల్లలు పాల్గొన్నారు.

# కమ్మజన సేవా సమితి అధ్యక్షులుగా కట్టా కృష్ణార్జున రావు...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా నియోజకవర్గ కేంద్రంలో కమ్మ జన సేవా సమితి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికిముఖ్యసమన్వయకర్తలు మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కమ్మ జనసేవా సమితి ఫౌండర్ అడపా అప్పారావు ప్రముఖ న్యాయవాది కాటంనేని రమేష్ మందా డపు మధుసూదన్ రావు ఈ ఐదుగురు సమన్వయంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమ్మ జన సేవా సమితి కళ్యాణ మండపం అధ్యక్షులుగా కట్టా కృష్ణార్జున రావు ఉపాధ్యక్షులుగా మేదరమెట్ల శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా చింత నిప్పు రాంబాబు జాయింట్ సెక్రటరీగా సూర్యదేవర శ్రీధర్ కోశాధికా ఏనుగు హనుమంతు రావులను ఎన్నుకున్నారు కార్యవర్గ సభ్యులుగా మరి కొంతమందిని ఎన్నుకున్నారు గౌరవ సలహా మండలి అధ్యక్షులుగా శ్రీ రామనేని రామస్వామి చింతనిప్పు వెంకటయ్య దామా వీరయ్యలను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ కమ్మ జన సేవా సమితి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలోకమ్మ జన సేవా సమితి నిర్వాహకులుకట్టా కృష్ణార్జున రావు మేదరమెట్ల శ్రీనివాసరావు చింత నిప్పు రాంబాబు చింతనిప్పు వెంకటయ్య శ్రీరామ నేని రామస్వామి రాంపూడి రోశయ్య అడపా రామకోటయ్య చింత నిప్పు మురళీధర్ రావు వాసిరెడ్డి రమేష్ కమ్మ జన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు



# కాకరకాయను వీటితో కలిపి తింటే విషపూరితంగా మారుతుంది..



కాకరకాయతో తినకూడని ఆహారాలు: కాకరకాయలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కానీ, ఇది చేదుగా ఉండటం వల్ల కేవలం తక్కువ మంది మాత్రమే వీటిని తీనడానికి ఇష్టపడతారు. కాకరకాయను రోజూ తింటే అనేక వ్యాధులు దూరం అవుతాయి. మధుమేహ రోగులకు కాకరకాయ ఒక దివ్యౌషధం లాంటిది. దీన్ని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ స్థాయి నియంత్రణలో ఉంటుంది. కాకరకాయ తినడం వల్ల మలబద్ధకం, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలు కూడా రావు. కానీ, కొన్నిసార్లు కాకరకాయతో కొన్ని ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల కూడా మన ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. పెరుగు.. కాకరకాయ తిన్న తర్వాత పొరపాటున కూడా పెరుగు, మజ్జిగ తీసుకోకూడదు. ఎందుకంటే పెరుగు, మజ్జిగలో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. ఇది కాకరకాయ పోషకాలతో కలిపితే చర్మంపై దద్దుర్లు, దురదకు కారణమవుతుంది. పాలు.. కాకరకాయ, పాలు ఎప్పుడూ కలిపి తినకూడదు. కాకరకాయలో ఉండే సమ్మేళనాలు పాలలో ఉండే ప్రోటీన్లతో చర్య జరపగలవు. రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల మలబద్ధకం, నొప్పి, కడుపులో మంట వంటి సమస్యలు వస్తాయి. మామిడి..మామిడికాయను ఎప్పుడూ కాకరకాయతో కలిపి తినకూడదు. ఇది మన ఆరోగ్యానికి చాలా హానికరం అని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల వాంతులు, కడుపులో చికాకు, గ్యాస్ సమస్యలు కూడా వస్తాయి. లేడీఫింగర్...కాకరకాయ, లేడీఫింగర్ రెండూ జీర్ణం కావడానికి సమయం పడుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు ఈ రెండు వస్తువులను కలిపి తింటే అది మీ కడుపుని ఇబ్బంది పెడుతుంది. దీని కారణంగా మీరు మలబద్ధకం, కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలను ఎదుర్కోవచ్చు.

# వేసవిలో ఫుడ్ పాయిజనింగ్ ఎందుకు జరుగుతుంది.. కారణం ఏమిటో తెలుసా..



వేసవి కాలంలో తరచుగా ప్రజలు ఫుడ్ పాయిజనింగ్‌కు గురవుతారు. అయితే, ఇలా ఎందుకు జరుగుతుంది? వేసవి కాలంలో ఫుడ్ పాయిజనింగ్ కేసులు ఎందుకు పెరుగుతాయి? దానిని నివారించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

ఫుడ్ పాయిజనింగ్ సమస్య చాలా సాధారణం. అయితే, వేసవి కాలంలో కొన్నిసార్లు ఫుడ్ పాయిజనింగ్ తీవ్రమైన సమస్యగా మారుతుంది. ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి వస్తుంది. నిజానికి, వేసవి కాలంలో ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ ఆహారం, నీటిలో హానికరమైన బ్యాక్టీరియా, సూక్ష్మక్రిములు ఏర్పడతాయి. అలాంటి ఫుడ్‌ను మనం తీసుకోవడం వల్ల వేసవిలో ఫుడ్ పాయిజనింగ్ కేసులు ఎక్కువ అవుతాయి. ఫుడ్ పాయిజనింగ్ జరిగినప్పుడు ప్రజలు తరచుగా కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు వంటి అవాంతర సమస్యలను ఎదుర్కొంటారు. ఈ లక్షణాలు సాధారణంగా కలుషితమైన ఆహారాన్ని తినడం వల్ల జరుగుతుంది. ఇది ఏ వయసు వారినైన ప్రభావితం చేసే సమస్య. దీని తీవ్రత కూడా ఆ వ్యక్తి రోగనిరోధక శక్తిపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. వేసవిలో ఉష్ణోగ్రత పెరుగుదల కారణంగా, ఆహారంలో ఉండే బ్యాక్టీరియా చాలా వేగంగా పెరుగుతుంది. చల్లని ఉష్ణోగ్రతలలో క్రియారహితంగా ఉండే బాక్టీరియా వేడికి గురైనప్పుడు చురుకుగా మారుతుంది. వాటి సంఖ్య వేగంగా పెరుగుతుంది. దీనివల్ల ఆహారం త్వరగా చెడిపోతుంది. అందుకే వేసవిలో కొద్దిసేపు బయట ఉంచిన తాజా ఆహారం కూడా త్వరగా కలుషితమై ఫుడ్ పాయిజనింగ్‌కు దారితీస్తుంది. చాలా సార్లు తాజా ఆహారం తిన్న తర్వాత కూడా ఫుడ్ పాయిజనింగ్ జరుగుతుంది. దీనికి అతి పెద్ద కారణం ఏమిటంటే, వేసవిలో కడుపులో బ్యాక్టీరియా పెరగడానికి అనుకూలమైన పరిస్థితులు ఉంటాయి. అందుకే వేసవి రోజుల్లో సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలని, అతిగా తినకుండా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తారు.

ఆహార విషం లక్షణాలు.. ఆహారం తిన్న కొన్ని గంటల తర్వాత ఫుడ్ పాయిజనింగ్ లక్షణాలు కనిపిస్తాయి. అత్యంత సాధారణ లక్షణాలు వికారం, వాంతులు, విరోచనాలు. దీనితో పాటు తీవ్రమైన కడుపు నొప్పి, తిమ్మిరి, తేలికపాటి జ్వరం, బలహీనత, తలనొప్పి కూడా వస్తుంది. తీసుకోవాల్సిన జాగ్రత్తలు..నిపుణుల అభిప్రాయం ప్రకారం, వేసవి రోజుల్లో తాజా ఆహారాన్ని తినండి. మిగిలిపోయిన ఆహారాన్ని సరైన ఉష్ణోగ్రత వద్ద రిఫ్రిజిరేటర్‌లో ఉంచండి

ఏ ఆహారాన్ని తెరిచి ఉంచవద్దు.. ఏదైనా ఆహారం కొంచెం చెడిపోయిన వాసన వస్తుందని మీకు అనిపించినా దానిని తినవద్దు

ఎల్లప్పుడూ తేలికైన ఆహారం తినండి.. అతిగా తినడం మానుకోండి

రోజంతా కనీసం 2.5 – 3 లీటర్ల నీరు తాగాలి.. ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని చాలా తక్కువ పరిమాణంలో తీసుకోండి

సమతుల్య ఆహారం తీసుకోండి.

# కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి

**నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్**



మహబూబాబాద్/కేసముద్రం/జూన్ 29/ అక్షరం న్యూస్ :- ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు ప్రజానుకూల పనులు చేస్తేనే ప్రభుత్వానికి గుర్తింపు తక్షణమే కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన గత పదేళ్ల ఆర్థిక, సామాజిక దోపిడీ కి చరమగీతం పాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అనే ఆయుధంతో అధికార మార్పుతోనే అభివృద్ధి సాధ్యమని భావించిన రాష్ట్ర ప్రజలకు రేవంత్ సర్కార్ అరచేతిలో వైకుంఠం చూపిస్తోందని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు. ఆదివారం నాడు కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలనతో విసిగిపోయిన అన్ని వర్గాల ప్రజలకు ప్రస్తుత ప్రజాప్రభుత్వం ఒరగబెట్టిందేమి లేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారం మూన్నాళ్ల ముచ్చటగానే మిగులుతుందని నిరుపేద ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను కేవలం ఇవ్వాళ అధికారంలో ఉన్న పార్టీలకు వలస వచ్చే చోటా మోటా నాయకుల సూచనలతో కేటాయిస్తూ నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మంత్రివర్గంలో ఉన్నటువంటి మంత్రులకు సమన్వయం లేక ఎప్పుడు ఏ ప్రకటన లు చేస్తున్నారో వారికే తెలియని దౌర్భాగ్యం ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రం గా ఏర్పాటు చేయవద్దని ప్రజాప్రయోజనార్థం గతంలోనే ప్రజాప్రతినిధులకు. అధికారులకు పత్రిక సుముఖంగా తమ వైఖరి తెలియజేశామని ఆయన అన్నారు. గత పదేళ్ల పాలనలో గుర్తుకురాని అభివృద్ధి ఎవరి జేబులు నింపడానికి నింపుకోవడానికి అని ప్రశ్నించారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ప్రజలందరూ దినసరి కూలీలుగా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని జీవించే ప్రజల జీవనోపాధిని దెబ్బతీసివిధంగా నాయకుల అధికారుల పనితీరు ఉందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణ పనులను ప్రజామోదంగా చేస్తే మంచిది అని లేని పక్షంలో కచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ ఊసులేకుండా ప్రజలే బుద్ధిచెబుతారని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**మార్తినేని పాపారావు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు**



మహబూబాబాద్/కేసముద్రం/జూన్ 29/అక్షరం న్యూస్/:-కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జల్లే జయరాజు ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన సమావేశం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని అన్నారు. కార్మికులు శతాబ్ది కాలానికి ముందు పోరాడి సాధించుకున్న 44 లేబర్ కోడులలో 22 లేబర్ కోడులను రద్దుచేసి కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడులు తెచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బడా పెట్టుబడుదారులు, కార్పొరేట్ల కోసం 8 గంటల పని దినాన్ని 12 గంటలకు చేర్చి కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. అందుకే కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తూ జులై 9 వ తారీఖున జరిగే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతులు, ప్రజలు అందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, మండల కమిటీ సభ్యులు సోమారపు ఎల్లయ్య పాల్గొన్నారు.

## చిన్నారిని అశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



మహబూబాబాద్ కేసముద్రం /జూన్ 29/అక్షరం :-మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఎస్ఎస్వీఎస్ కళ్యాణ మండపం నందు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ వ్యక్తిగత సహాయకులు భూక్య సునీల్ నాయక్ కూతురు పుష్పాలంకరణ వేడుకల్లో ఆదివారం నాడు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, ధన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్, తరాల సుధాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు జిలుగుల భాస్కర్, తోట అఖిల్, యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు బానోత్ పని, హరి కృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఎండీ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు సిమెంటు, ఐరన్ సగం ధరకే ఇవ్వాలి

**జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి**



మహబూబాబాద్/కేసముద్రం/ జూన్ 28/ అక్షరం న్యూస్:-కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయంలో ఆదివారం నాడు పత్రిక విలేకరుల సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదోళ్ల సొంతింటి కల నెరవేర్చే విధంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునే సామాగ్రి అయిన ఐరన్, సిమెంట్ ధరలు విపరీతంగా పెరగడం వలన పేద లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే స్థితిలో లేరని బయట అప్పులు తెచ్చి ఇల్లు నిర్మించుకుని అప్పుల పాలు కాకుండా ఇందిరమ్మ ఇండ్ల పేదల సొంతింటి కల నెరవేరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మించుకునే లబ్ధిదారు లందరికీ ఇంటికి సరిపడా సిమెంటు, ఐరన్ సగం ధరలకే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరడమైనది.

## కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి అమ్మమ్మ దశదిన కర్మకు హాజరైన జాటోత్ హరీష్ నాయక్..



మహబూబాబాద్ /కేసముద్రం /జూన్ /29/అక్షరం న్యూస్ :-దన్నసరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి వారి అమ్మమ్మ (అనుమాండ్ల అంతమ్మ) దశదినకర్మకు హాజరై వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులు పరామర్శించిన కేసముద్రం మండలం టిఆర్ఎస్ మాజి అధ్యక్షుడు జాతోత్ హరీష్ నాయక్. ఈ కార్యక్రమంలో సారంగ రెడ్డి, కొండ్రేటి రవీందర్ రెడ్డి, తదితరులు నాయకులు ఉన్నారు.

## కేటీఆర్ ను వ్యక్తిగతంగా దూషిస్తే ఉరికించి కొడుతాం...

**కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వాంకుడొత్ తరుణ్ నాయక్**



మహబూబాబాద్ /కేసముద్రం /జూన్ 29/అక్షరం న్యూస్ :-తెలంగాణను ఏర్పాటు చేసిన ఉద్యమ కుటుంబంపై కుట్రలు పన్ని, రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ వ్యతిరేక శక్తులు అంతా కలిసి దాడికి దిగుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధి ప్రతీకగా మారిన కేటీఆర్ పై పచ్చ మీడియా పద్ధతిలేని ఆరోపణలతో వ్యక్తిగత హననం చేస్తున్న తీరు బాధాకరం. సామాజిక సేవా సంస్థల నుంచి, అంతర్జాతీయ వేదికల వరకు తెలంగాణ ప్రతిష్టను పెంచిన నాయకుడిపై విమర్శల పేరిట వ్యక్తిగత దాడులు చేయడం ఎవరి అజెండాలో భాగమో ప్రజలకు అర్థమవుతోంది. ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న నాయకుడిపై అసత్య ప్రచారాలు చేసే ప్రతి ఒక్కరికి గట్టి బుద్ధి చెప్పే సమయం వచ్చేసింది. ఈ నేపథ్యంలో కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వాంకుడొత్ తరుణ్ నాయక్ మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ పై వ్యక్తిగతంగా దాడి చేసిన ప్రతి ఒక్కరిని ఉరికించడమే సమాధానం. మేం ప్రశాంతంగా ఉన్నామంటే దానర్థం భయపడ్డామని కాదు. గౌరవం ఇచ్చేవారికి గౌరవం, హద్దులు దాటి వచ్చినవారిని ఊహించలేని తీరులో ఎదుర్కొంటాం. అని గట్టి హెచ్చరిక జారీ చేశారు. తెలంగాణను దెబ్బతీసే దుష్టశక్తుల కుట్రలను ప్రజలు తేలిగ్గా అర్థం చేసుకుంటున్నారు. కేటీఆర్ సేన అనేది నాయకుడి పరిరక్షణ కోసం పోరాడే సమరసేన. మేం వెనక తగ్గేది లేదు అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు..

## ప్రధాని టీవీలో మాన్ కి బాత్ వీక్షించిన బీజేపీ మండల నాయకులు..



మహబూబాబాద్/కేసముద్రం/జూన్ 29/అక్షరం న్యూస్ :-భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన టీవీలో ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నాడు నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్, బోగోజు నాగేశ్వర చారి, గాంతి వెంకట్ రెడ్డి, మంచన శంకర రావు, తేరాల సమ్మయ్య తదితర నాయకులతో కలిసి వీక్షించారు. కార్యక్రమ అనంతరం మండల మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ ప్రధాని మోడీ మన్ కీ బాత్ లో ప్రధాని మోదీ అంతర్జాతీయ యోగా దినోత్సవ విజయం గురించి, ప్రపంచవ్యాప్తంగా యోగా కార్యక్రమాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం గురించి మాట్లాడారు. యాత్రికులు చేపట్టిన పవిత్ర యాత్రలు అత్యవసర పరిస్థితి విధించడం స్వయం సహాయక బృందాల నుండి మహిళల విజయం మరియు ప్రకృతి రక్షణ యొక్క ప్రాముఖ్యత వంటి అనేక ఆకర్షణీయమైన అంశాలపై ఆయన అంతర్దృష్టులను పంచుకున్నారు. భారతదేశం నుండి తీసుకువెళ్లబడిన వియత్నాంలో పూజించబడిన భగవాన్ బుద్ధుని పవిత్ర అవశేషాలను ప్రధాని హైలైట్ చేశారు. మన్ కీ బాత్ ప్రధాని మోదీ అత్యవసర పరిస్థితిని గుర్తుచేసుకున్నారు. రాజ్యాంగ పరిరక్షకులకు వందనం చేశారు. పదకొండు సంవత్సరాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కోరినట్లు తెలిపారు అని ఉప్పునూతల రమేష్ అన్నారు.

## అథ్లెటిక్స్ పోటీలో మెరిసిన కనగర్తి పాఠశాల ఆణిముత్యాలు



ఓదెల/ పెద్దపల్లి జూన్ 29 (అక్షరం న్యూస్)

ఆదివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో కనగర్తి దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ముద్దమల్ల అజయ్ యు 14 బాలుర విభాగం ట్రయా తలాన్ లో గోల్డ్ మెడల్, సిద్ధి వినాయక్ సిల్వర్ మెడల్, యు 14 బాలికల విభాగం లో అనవేన అర్చన ట్రయా తలాన్ గోల్డ్ మెడల్, యు 12 బాలిక విభాగం లో దామ జయశ్రీ 60మీ, కిడ్స్ జావెలిన్ లో గోల్డ్ మెడల్స్, యు 12 బాలుర విభాగం లో నైతం శశాంత్ కిడ్స్ జావెలిన్ ,60మీ రన్ లో సిల్వర్ మెడల్స్

గెలుచుకున్నారని ఎంఈఓ వై రమేష్ తెలిపారు ఈ నేపథ్యంలో గెలుచుకున్న విద్యార్థులు హన్మకొండ వేదికగా జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నిక ఐనట్టు ఓదెల ఎంఈఓ వై. రమేష్ పత్రికా సమావేశం లో తెలిపారు.జిల్లా స్థాయి లో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర కి ఎంపిక ఐన విద్యార్థులకు కనగర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

# ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

### నూతన రేషన్ కార్డులు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





ఓదెల/ పెద్దపల్లి జూన్29( అక్షరం న్యూస్)

ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని కార్యకర్తలు నాయకులు ఇంటింటికి తిరిగి లబ్ధిదారులను గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం అందజేయాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు

ఆదివారం ఓదెల మండలంలోని లక్ష్మీ ప్రసన్న కళ్యాణ మండపంలో నూతన రేషన్ కార్డులు మరియు కల్యాణ లక్ష్మి చెక్కులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు

ఈ సందర్భంగాఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అదేవిధంగా రవాణా సౌకర్యం రేషన్ కార్డులు పెన్షన్లు అత్యధికంగా ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు

### రేషన్ కార్డుల పంపిణీ

ప్రజా ప్రభుత్వంలో మండలంలోదాదాపు 22 గ్రామాలలో 235 నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు ఇచ్చినందుకు సంతోషంగా ఉందని ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం తీసుకునేందుకు అవకాశం కల్పించామని వెంటనే నూతన రేషన్ కార్డులకు కూడా బియ్యం అందజేయాలని స్థానిక రేషన్ షాప్ డీలర్లను ఆదేశించారు

### కల్యాణ లక్ష్మి చెక్కులు

ప్రతి ఆడపిల్ల పెళ్లి చేసిన ప్రతి తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి ఒక వరమని ఈ సందర్భంగా 27 కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు అందించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు ఈ చెక్కుల విలువ 27.03.132 రూపాయల విలువ అని ఎమ్మెల్యే అన్నారు

### ప్రజల ఆరోగ్య కోసం సీఎం రిలీఫ్ ఫండ్ పేదవాడి ఆరోగ్యానికి శ్రీరామరక్ష

ఈ సందర్భంగా దాదాపు 52 మంది లబ్ధిదారులకు 19.70.500 రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబాలకు అందించి వాళ్ళ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచే విధంగా చేశామని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు

### 200 కోట్లతో గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం

అదేవిధంగా మండల అభివృద్ధికి దాదాపు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం కోసం గ్రామానికి ఒక లింకు రోడ్లను ఏర్పాటు చేస్తూ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు

### మంచినీటి సౌకర్యం కోసం 90 కోట్లు

ఓదెల గ్రామానికి మంచినీటి సౌకర్యం కోసం 90 కోట్లు మంజూరు చేశామని గత ప్రభుత్వం ఆయంలో గ్రామంలో ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ ని కూలగొట్టి దాన్ని నూతన నిర్మాణానికి నోచుకోలేదని దాని ద్వారా ఓదెల గ్రామ ప్రజలకు తాగినీటి సమస్య తీవ్రమైందని దాన్ని వెంటనే పరిష్కరిస్తూ 90 కోట్ల రూపాయలతో రెండు మంచినీటి వాటర్ ట్యాంకులు నిర్మించేందుకు నిధులు తెచ్చామని అన్నారు అదేవిధంగా పోత్కపల్లి ఓదెల మడక ఇందుర్తి గ్రామాలకు మానేటి వాగు నీటి ద్వారా మంచినీటి అందిస్తామని ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలు నెరవేర్చుకోవడం జరిగిందని ఇక కొద్ది రోజులలోనే మానేరు త్రాగునీరు ఈ గ్రామాల ప్రజలకు అందుతాయని దానిద్వారా త్రాగునీరు సమస్య పూర్తిగా తీరుతుందని అన్నారు గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రజల వద్దకు వెళ్లాలిగ్రామాలలో ఉన్న నాయకులు ప్రతి ఇంటింటికి తిరిగి రేషన్ కార్డు పెన్షన్ ఇల్లు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనేదాన్ని సర్వే చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు

నాయకులు కార్యకర్తలు గ్రామంలో ఉన్న ప్రతి నాయకుడు ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ఆ ఇంటిలో రేషన్ కార్డులు ఉన్నాయా ఇందిరమ్మ ఇల్లు వచ్చిందా పెన్షన్ వస్తుందా అని పూర్తి గా సర్వే చేసి ఇంకా ఏమన్నా అవసరం ఉంటే పూర్తి వివరాలు స్థానిక తాసిల్దార్ అందించాలని అదేవిధంగా నేను కూడా ఆర్డీవో మరియు కలెక్టర్ తో మాట్లాడి పరిష్కరిస్తామని అన్నారు ఈ నేపథ్యంలో నాయకులు సర్వే చేసే క్రమంలో నాయకులు మీ నీళ్లు మీరే తాగాలి మీ చాయ్ మీరే తాగాలి అని అన్నారు రేషన్ కార్డ్ పేరుతో కానీ పెన్షన్ పేరుతో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కానీ ప్రజల దగ్గర ఏదైనా ఆశించినట్టు నా దృష్టికి వస్తే ఆ సమస్య వేరే లాగా ఉంటదని హెచ్చరించారు

ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా పనిచేయాలని ఇలా చేయడం వల్ల మీకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అన్నారు

అదేవిధంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కూడా పెన్షన్ వచ్చే విధంగా చూడాలని సింగరేణి ఉద్యోగం అనగానే మీకు పెన్షన్ రాదు రేషన్ కార్డు రాదు అనే భావన పోవాలని కుటుంబ స్థితిగతులు చూసి ఏది అవసరమో అది వాళ్లకు వర్తింపజేయాలని అన్నారు

ఈ యాసంగిలో రైతులు పండించిన సన్నగండ్లకు 500 బోనస్ తో ఈ నాలుగైదు రోజుల్లోనే అకౌంట్లో జమ అవుతాయని అన్నారు అత్యధికంగా సన్నబడ్లకు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని దానికి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపాలని అన్నారు అదేవిధంగా రైతులందరికీ రైతు భరోసా ప్రతి ఒక్క రైతు అకౌంట్లో ఎకరానికి 12,000 వేల చొప్పున ఏసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అని అన్నారు దానికి మనమందరం కృతజ్ఞత తెలుపాలని కోరార

### మండలంలో కోర్టు సేవలు

ఓదెల మండలంలోని కోర్టు ఏర్పాటుకు ఎంతో కృషి చేశానని కోర్టు కోసం సీఎం తో కూడా మాట్లాడాలని సుల్తానాబాద్ పెద్దపల్లి సంబంధించిన అడ్వకేట్స్ కోర్టును వ్యతిరేకించారని దానికోసం అహోరాత్రులు కష్టపడి కోర్టును మంజూరు చేయించుకున్నారని కోర్టు రద్దు కోసం మంత్రికి కూడా అనేకమంది లాయర్లు వినతిపత్రం ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును నేను రిక్వెస్ట్ చేసి కోర్టుకు ఎలాంటి ఆటంకం కలిగించద్దని చెప్పడంతో ఎమ్మెల్యే మాటే నా మాట అని మాటిచ్చారని అతి త్వరలోనే కోర్టు ప్రారంభం అవుతుందని ఆ తర్వాత కోర్టు నిర్వహించడం కోసం శాశ్వత భవనం కోసం కొంత భూమిని సేకరించి అందులోనే సంబంధిత ఉద్యోగులు అధికారులు ఉండే విధంగా శాశ్వత భవనాలు నిర్మాణం చేపట్టడం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాన ని ఇది నా సొంతం నాకు నేను కొట్లాడి తెచ్చుకున్న కోర్ట్ అని మన మండలంలో కోర్టు ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషమని కాల్వ శ్రీరాంపూర్ ఓదెల మండలాల పరిధిలో అనేక కేసులు మరియు సమస్యలు పెండింగ్లో ఉన్నాయని అవన్నీ తొలగాలంటే ఓదెల మండలంలో కోర్టు అవసరమని అన్నారు తప్పకుండా రాబోయే రోజుల్లో కోర్టు సేవలు కూడా మనకు అంతయని సంతోషం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో తశీల్దార్ దిరాజ్ కుమార్. రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మహేష్ గౌతమ్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మరియు సింగిల్ విండో చైర్మన్, ఆళ్ల సుమన్ రెడ్డి, రెడ్డి రజినీకాంత్, గోపు నారాయణ రెడ్డి, ఆకుల మహేందర్, చింతరెడ్డి విజేందర్ రెడ్డి, పిట్టల రవి, చికట్ల మండయ్య, గుండేటి మధు, నాగపూరి రవి, పుప్పాల శెంకర్, చొప్పరి రాజయ్య గుండేటి ఐలయ్య యాదవ్, బైరి రవి గౌడ్, అంకం రమేష్, నిర్ల శ్రీనివాస్, సిరిశెట్టి రాహుల్, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ అంబాలా కొమురయ్య, బొంగేని శ్రీనివాస్,డైరెక్టర్లు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు రేషన్ షాప్ అసోసియేషన్ మండల అధ్యక్షులు మద్దెల నరసయ్య సభ్యులు బిక్కు నాయక్ నాగరాజు ఓదెలు తుంగాని శ్రీనివాస్ తోపాటు వివిధ గ్రామాల రేషన్ డీలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..



## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నపగడాల విజయ్ చంటి పై పీడీ యాక్ట్ అమలు పోలీస్ కమిషనర్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జున్ 29 (అక్షరంన్యూస్)

చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ.. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ . చంటి 35సం,, పై పీడీ యాక్ట్ అమలుచేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.నేరాల నియంత్రణలో భాగంగా జిల్లాలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న వారిపై తీసుకునే చట్టపరమైన కఠిన చర్యలలో భాగంగా లిఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రహారం న్యూ కాలనీ చెందిన పగడాల విజయ్ హత్యయత్నం, దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, గుండాయిజం వంటి పలు కేసుల్లో కీలకమైన నిందితుడిగా వున్నట్లు తెలిపారు.

పలు సందర్భాల్లో పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించినా, మళ్లీ అనతికాలంలోనే జామిని పై విడుదలై ఖమ్మంలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.. ఇలాంటి అలవాటు పడిన లినిందితుడి వల్ల ప్రజల భద్రతకు ముప్పు కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఇతని నేరాలు శాశ్వతంగా చెక్ పెట్టడానికి పి.డి యాక్ట్ అమలు చేసి నిందుతుడిని ఖమ్మం ఖానాపూరం హవేలి ఇనస్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాదు చంచల్ గూడ సెంట్రల్ జైలు తరలించినట్లు తెలిపారు.

## విమాన ప్రమాద బాధితులకు సాయం

### ట్రస్ట్‌ను ఏర్పాటు చేసే యోచనలో టాటా

న్యూఢిల్లీ,జూన్29 ((అక్షరం న్యూస్)

ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించేలా ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేయాలని టాటా సన్స్ బోర్డును అనుమతి కోరింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదన తీసుకొచ్చినందుకు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ సభ్యులను అభినందించినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనంలో వెల్లడించింది. ఈ సమావేశానికి టాటా ట్రస్ట్ నామినీలు నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్‌సింగ్ హాజరయ్యారు. ఈ ట్రస్ట్‌కు రూ.500 కోట్లు కేటాయించేలా అనుమతులు కోరింది. ఈ విమాన దుర్ఘటనను టాటా సంస్థ చాలా సీరియస్‌గా తీసుకొంది. ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతను నేరుగా టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తన చేతుల్లోకి తీసుకొన్నట్లు వార్తలొస్తున్నాయి. సంస్థకు ఈ దుర్ఘటన పెనుసవాలుగా మారడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రతను అంచనా వేయడం, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటివి ఆయన పరిధిలోకి రానున్నాయి. తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా రంగంలోకి దిగి వాటిని ఎదుర్కోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటాస్టీల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకొని దాదాపు 50 మంది చనిపోయారు. నాడు జేఆర్‌డీ టాటా స్వయంగా రంగంలోకి దిగి ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇక టాట్వా ÷నాన్స్ కుంభకోణం, 26/11 తాజ్ హోటల్‌పై ఉగ్రదాడి సందర్భంగా ఆ వ్యవహారాలను నాటి ఛైర్మన్ రతన్ టాటా స్వయంగా పర్యవేక్షించారు. ఎన్.చంద్రశేఖరన్‌కు కూడా టీసీఎస్‌ను సంక్షోభాల నుంచి బయటపడేసిన రికార్డు ఉంది. ఇక తాజ్ హోటల్‌పై ఉగ్రదాడులు జరిగిన వేళ కూడా టాటా గ్రూప్ ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. బాధిత ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలంపాటు ఆర్థిక, నైతిక మద్దతును అందించింది. వాస్తవానికి తొలుత టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు వేర్వేరు ట్రస్ట్‌లను ఏర్పాటుచేయాలని భావించింది. వీటిల్లో ఒకటి భారతీయ బాధితుల కుటుంబాలను చూసుకొనేందుకు కాగా.. మరొకొటి విదేశీ బాధితుల కుటుంబాల కోసం. తాజాగా ట్రస్ట్‌కు కేటాయించే సొమ్ముతో 271 బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించడం, క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాలు తీర్చడానికి వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసే అవకాశం ఉంది. ఇదే భారత, విదేశీ బాధితుల కుటుంబాలకు నేరుగా సాయం చేస్తుంది. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ సీఎఫ్‌వో పీబీ బాలాజీ నేతృత్వం వహించనున్నారు. ఆయనకు నియంత్రణ సంస్థలు, ఫైనాన్షియల్, కార్పొరేట్ గవర్నెన్స్‌లో మంచి అనుభవం ఉంది.

## ఇప్పుడు ఇందిర పేరును పెట్టడంలో ఆంతర్యం..

- అన్నపూర్ణ క్యాంటీన్...బిఆర్ఎస్ పథకమా ?
- కాంగ్రెస్ తీరుపై సర్వత్రా విమర్శలు

హైదరాబాద్,జూన్29(అక్షరం న్యూస్)

ప్రజలకు ఏం చేస్తే మేలు జరుగుతుందో అన్న ఆలోచన మాని పేర్లను మార్చే పనిలో పాలకులు పడ్డారు. గతంలో ఎపిలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును వైఎస్ రాజశేఖర్ రెడ్డి యూనివర్సిటీ జగన్ మార్చారు. కడను వైఎస్ఆర్‌గా మార్చారు. ఇప్పుడు తెలంగాణలో అవసరం లేకున్నా కొన్న పేర్లు మార్చడంపై ప్రజలు ఛీదరించుకుంటున్నారు. హైదరాబాద్ నగరంలోని రూ.5 అన్నపూర్ణ భోజన కేంద్రాలకు త్వరలోనే కొత్త రూపు రాబోతోంది. జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇటీవల తీసుకున్న కీలక నిర్ణయం మేరకు, ఇవి ఇకపై 'ఇందిరా క్యాంటీన్లు'గా పిలుస్తారు. అన్నపూర్ణ అన్నది ఎంతోమంచి పేరు. దీనిని తొలగించి ఇందిర అని తగిలించడం బుద్ధి తక్కువ పని తప్ప మరోటి కాదు. ఇలా మర్చామని ఎవరూ కోరలేదు. కెబిఆర్ పార్క పేరును మార్చాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉంది. దానిని పట్టించుకోలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సమయంలో ఈ భోజన కేంద్రాలు ప్రారంభమయ్యాయి. అప్పటినుంచి 'అన్నపూర్ణ' పేరుతో ప్రజలకు వినియోగంలో ఉన్నాయి. అప్పుడున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. తర్వాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కేంద్రాల సంఖ్యను విస్తరించినప్పటికీ, పేరును మాత్రం మార్పు చేయలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం, ఈ కేంద్రాలకు ఇందిరా గాంధీ పేరిట 'ఇందిరా క్యాంటీన్లు'గా పునర్నామకరణ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం మధ్యాహ్న భోజనానికి మాత్రమే ఈ కేంద్రాలు సేవలందిస్తున్నాయి.

## చమురు కష్టలు తప్పవా?

హైదరాబాద్, జూన్ 29 (అక్షరం న్యూస్)

పశ్చిమాసియా పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడి తరవాత ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు అమెరికా తోడు కావడంతో ఆజ్యం పోసినట్లు అయ్యింది. దీంతో ఇరాన్ చూస్తూ ఊరుకుంటుందని అనుకోవడానికి లేదు. తన సార్వభౌమాధికారాన్ని కాపాడుకునే ప్రయత్నంలో అది ఎంతకైనా తెగించవచ్చు. ఈ క్రమంలో చమురు రవాణా, ధరలపై ఆందోళన కలుగుతోంది. ఇరాన్‌పై అమెరికా దాడులు, హార్ముజ్ జలసంధి మూసివేత హెచ్చరికలు ఆసియా మార్కెట్‌లపై త్రీవ ప్రభావం చూపిస్తున్నాయి. సోమవారం ముడి చమురు ధరలు 2 శాతానికి పైగా పెరిగి ఐదు నెలల గరిష్ఠాన్ని తాకాయి. ఇరాన్ ప్రతీకార చర్యలపై ఆందోళనలు పతాకస్థాయికి చేరడంతో మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయిల్ తన దాడులను కొనసాగిస్తూనే ఉంది. అలాగే ఇరాన్ హెచ్చరికలతో అమెరికాలోని పలు నగరాల్లో అప్రమత్త హెచ్చరికలు చేశారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. ఈ యుద్ధం సంగతి ఎలా ఉన్నా, ఇది ఇలాగే కొనసాగితే మాత్రం చమురు దిగుమతులతో భారత్ కుదేలవుతుందన్న ఆందోళన నెలకొంది. హార్ముజ్ జలసంధి మూసేస్తారన్న ఆందోళనల నడుమ ముడి చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్‌లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. అసలు హార్ముజ్ జలసంధి మూసేస్తారా.. ఆ పరిస్థితి తలెత్తితే భారత్‌పై ప్రభావమెంత అనే చర్చలు మొదలయ్యాయి. ఇంధన రంగ నిపుణులు, పరిశీలకులు చెప్పిన దాని ప్రకారం, భారత్ ప్రస్తుతం మధ్య ప్రాచ్యం నుంచే కాకుండా రష్యా, యూఎస్, బ్రెజిల్ నుంచి కూడా చమురును దిగుమతి చేసుకుంటోంది. అనుకోని అవాంతరాలు తలెత్తిన సందర్భాల్లో ఈ దేశాల దిగుమతులతో చమురు లోటును భర్తీ చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంది. ప్రస్తుతం ప్రపంచంలో చమురు దిగుమతి, వినియోగంలో భారత్ మూడోస్థానంలో ఉంది.

భారత ఇంధన అవసరాల్లో 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో 40 శాతం మధ్య ప్రాచ్య దేశాల నుంచే అందుతోంది. ఇదంతా హార్ముజ్ జలసంధి మీదుగా భారత్‌కు చేరుతోంది. దిగుమతి చేసుకునే 5.1 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్ స్వదేశీ రిఫనరీల్లో పెట్రోల్, డీజిల్‌గా శుద్ధి చేసి ప్రజలకు పంపిణీ చేస్తోంది. ఇక మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మొదలైన నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను పెంచింది. సౌదీ, ఇరాక్ నుంచి వస్తున్న దిగుమతులతో సమానంగా రష్యా నుంచి ముడి చమురు తెచ్చుకుంటోంది. ప్రస్తుతం రోజుకు 2.1 నుంచి 2.2 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు భారత్‌కు వస్తోంది. మొత్తం చమురు దిగుమతుల్లో ఇది 35 శాతం.


## ఇది నా రేంజ్.. ఐదు నిమిషాలలో క్రియేట్ చేసిన పాటని హాలీవుడ్ వాళ్లు కాపీ కొట్టారు



టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, కొత్త టాలెంట్‌కు ప్రోత్సాహం అందించే లక్ష్యంతో 'దిల్ రాజు డ్రీమ్స్' పేరుతో ఓ కొత్త ప్రొడక్షన్ హౌజ్‌ని ప్రారంభించారు. ఈ వేడుకను హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రారంభోత్సవానికి యువ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు.

టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, కొత్త టాలెంట్‌కు ప్రోత్సాహం అందించే లక్ష్యంతో 'దిల్ రాజు డ్రీమ్స్' పేరుతో ఓ కొత్త ప్రొడక్షన్ హౌజ్‌ని ప్రారంభించారు. ఈ వేడుకను హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రారంభోత్సవానికి యువ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన దేవి శ్రీ ప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ, తన సంగీత ప్రయాణానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయాలను పంచుకున్నారు. "ప్రతి ఒక్కరికీ ఫెయిల్యూర్ అనేది తప్పకుండా ఎదురవుతుంది. కానీ క్లాప్ కొడుతున్నప్పుడు, మన ఎనర్జీని అస్సలు తగ్గించకూడదు. నా స్టూడియోలో కూర్చుని ఐదు నిమిషాల్లో ట్యూన్ చేసిన 'ఊ అంటావా మావ' పాటను హాలీవుడ్‌లో ఎవరో కాపీ చేశారు," అని చెప్పారు. ఇది నాకు ఆశ్చర్యంగా అనిపించలేదు కాని ఆనందంగా అనిపించింది. ఒక ఇండియన్ మ్యూజిక్ డైరెక్టర్ ఐదు నిమిషాల్లో ట్యూన్ చేసిన పాటను హాలీవుడ్‌లో కాపీ కొట్టారు అంటే .. అది మన స్థాయిని వాళ్లే నిరూపించారు. ఇప్పుడు వారిపై కేసు వేయాలా వద్దా అనేది ఆలోచిస్తున్నా అని చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హాలీవుడ్‌లో దేశి శ్రీ పాట కాపీ వ్యవహారం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. అయితే ఆ హాలీవుడ్ చిత్రం ఏది? ఏ పాటలో ఇది జరిగింది? అనే విషయాల్లో ఇంకా స్పష్టత లేదు. దేవి శ్రీ ప్రసాద్ దీని గురించి రాబోయే రోజుల్లో మరింత క్లారిటీ ఇవ్వొచ్చని అభిమానులు ఆశిస్తున్నారు.దేవి శ్రీ ప్రసాద్ సంగీత ప్రయాణం గురించి చెప్పాలంటే 20 ఏళ్ల వయసులో 'దేవి' సినిమా ద్వారా టాలీవుడ్‌లోకి అడుగుపెట్టి, మొదటి సినిమాతోనే తన టాలెంట్‌ను నిరూపించాడు. ఆ తర్వాత వెనుతిరిగి చూసుకోకుండా వరుసగా బ్లాక్‌బస్టర్ ఆల్బమ్స్ అందిస్తూ, టాలీవుడ్‌తో పాటు కోలీవుడ్, బాలీవుడ్ ఇండస్ట్రీలలోనూ తనదైన ముద్ర వేసుకున్నాడు. 'పుష్ప' సినిమా ఆల్బమ్ అతనికి పాన్ ఇండియా స్థాయిలో పేరు తీసుకువచ్చింది. డీఎస్పీ పాటని హాలీవుడ్ కాపీ కొట్టింది అంటే తెలుగు సంగీతానికి అంతర్జాతీయంగా గుర్తింపు లభించినట్టేనని అభిమానులు భావిస్తున్నారు.

## 'హరి హర వీర మల్లు' ట్రైలర్ వచ్చేది అప్పుడేనా!




టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్-ఇండియన్ చిత్రం 'హరి హర వీర మల్లు: పార్ట్ 1-స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్' పై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. జూలై 24, 2025న వరల్డ్ వైడ్‌గా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. తాజాగా సమాచారం ప్రకారం, ఈ సినిమా ట్రైలర్‌ను జూలై 3న విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. కాగా దీనిపై చిత్రయూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో తెరకెక్కిన ఈ హై-బడ్జెట్ పీరియడ్ యాక్షన్ డ్రామాలో పవన్ కళ్యాణ్ వీరమల్లు పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, బాబీ డియోల్, నాజర్, నార్గిస్ ఫఖ్రీ, అనుపమ్ ఖేర్, సుబ్బరాజు, సునీల్, విక్రమ్‌జీత్ విర్క్, నోరా ఫతేహి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు జ్యోతి కృష్ణతో పాటు క్రిష్ జగర్లమూడి దర్శకత్వం వహించారు. ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎం.ఎం. కీరవాణి సంగీతం అందించగా, మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ, తోట తరణి ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరించారు. ఎ.ఎం. రత్నం ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

# టీమిండియా చరిత్రాత్మక విజయానికి ఏడాది



**సూర్య స్టన్నింగ్ క్యాచ్..**

భారత జట్టు రెండోసారి పొట్టి ప్రపంచ కప్‌ను ముద్దాడిని రోజులు కళ్లముందు మొదులుతున్నాయి. రోహిత్ శర్మ ) టైటిల్‌ను సగర్వంగా చేతుల్లోకి రోజులు.. నెలలు కాదు ఏడాది అవుతోంది. అవును.. సరిగ్గా ఇదే రోజు సఫారీలపై చిరస్మరణీయ విజయంతో ట్రోఫీని ఎగరేసుకుపోయింది టీమిండియా. భారత పురుషుల క్రికెట్ జట్టు ఖాతాలో నాలుగో ఐసీసీ ట్రోఫీ చేరిన జూన్ 29ను ఫ్యాన్స్ మళ్లీ మళ్లీ గుర్తు చేసుకుంటున్నారు. ఇంకేముంది.. బార్బడోస్ గడ్డమీద రోహిత్ బృందం పొట్టి ప్రపంచ్ కప్‌ను అందుకున్న దృశ్యాలు, వీడియోలు నెట్టింట ట్రెండింగ్‌గా మారాయి.అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన టీ20 వరల్డ్ కప్ 2024 ఎడిషన్‌లో భారత జట్టు అజేయంగా ఫైనల్ చేరింది. టైటిల్ పోరులో దక్షిణాఫ్రికా బౌలర్ల విజృంభణతో ప్రధాన బ్యాటర్లు విఫలమైనా.. విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీతో పోరాడగలిగే స్కోర్ అందించాడు. అనంతరం ఛేదనలో సఫారీ బ్యాటర్లు చెలరేగిపోయారు. హెన్రిచ్ క్లాసెన్(52), క్వింటన్ డికాక్(39)లు ధనాధన్ ఆడి ట్రోఫీని లాగేసుకున్నంత పని చేశారు. మ్యాచ్ చేజారుతున్న వేళ బుమ్రా సంచలన స్పెల్‌తో రోహిత్ సేన పోటీలోకి వచ్చింది.

ఆ తర్వాత హార్దిక్ పాండ్యా ఓవర్లో డేవిడ్ మిల్లర్ ఆడిన బంతిని సూర్యకుమార్ యాదవ్ బౌండరీ లైన్ దగ్గర అందుకోగా భారతావని పులకించిపోయింది. రెండోసారి పొట్టి ఫార్మాట్‌లో ఇండియా జగజ్జేతగా నిలిచింది. అయితే గుండెలు ఉప్పొంగిన ఈ సంబురంలో అభిమానులకు మింగుడు పడని విషయం ఏంటంటే.. ట్రోఫీ గెలుపిందిన సంతోషంలోనే దిగ్గజ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, జడేజాలు టీ20లకు వీడ్కోలు పలికారు.

**మిస్బావుల్ హక్ క్యాచ్**

ఐసీసీ 2007లో తొలిసారి నిర్వహించిన పొట్టి ప్రపంచకప్‌లో మహేంద్ర సింగ్ ధోనీ సారథ్యంలోని ఇండియా విశ్వవిజేతగా అవరించింది. అప్పుడు కూడా ఉత్కంఠ పోరులోనే గెలుపొంది ట్రోఫీని ముద్దాడింది భారత జట్టు. ఆఖరి ఓవర్లో దాయాది పాకిస్థాన్ బ్యాటర్ మిస్బావుల్ హక్ క్యాచ్‌ను శ్రీశాంత్ ఒడిసిపట్టుకోగానే యావత్ దేశమంతా సంబురాల్లో మునిగిపోయింది. ధోనీ సేన నిర్దేశించిన 158 పరుగుల ఛేదనలో పాక్ గెలుపువాకిట తడబడింది. చిరకాల ప్రత్యర్థిని 152కే ఆలౌట్ చేసిన టీమిండియా 5 పరుగుల తేడాతో గెలుపొందింది.

# టీమిండియా చేతిలో దారుణ ఓటమి.. ఇంగ్లండ్ జట్టుకు జరిమానా..!



స్వదేశంలో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో భారత మహిళల జట్టు చేతిలో చిత్తుగా ఓడిన ఇంగ్లండ్‌కు ఐసీసీ షాకిచ్చింది. స్లో ఓవర్ రేటు కారణంగా నాట్ సీవర్ బ్రంట్ (%చీa్ ూఎఱఙవతీ-దీతీబఅ్%) నేతృత్వంలోని ఆతిథ్య జట్టుకు జరిమానా విధించింది. నాటింగ్‌హామ్‌లోని ట్రెంట్‌బ్రిడ్జ్‌లో నిర్ణీత సమయంలో ఓవర్ల కోటా పూర్తి చేయనందుకు ఇంగ్లండ్‌కు మ్యాచ్ ఫీజులో 10 శాతం ఫైన్ వేసింది. రిఫరీ ఫిర్యాదు మేరకు నాట్ సీవర్ బ్రంట్ తన పొరపాటును అంగీకరించింది. అందుకు ఐసీసీ విధించే మ్యాచ్ ఫీజులో కోతకు కూడా ఆమె ఓకే చెప్పింది. తొలి టీ20లో భారత బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగడంతో ఇంగ్లండ్ బౌలింగ్ యూనిట్ జడుసుకుంది. పవర్ ప్లేలో ఓపెనర్లు స్మృతి మంధానా(112), షఫాలీ వర్మ(20)ల జోరుతో బెంబేలెత్తిపోయిన ఇంగ్లీష్ సారథి నాట్ సీవర్ బౌలర్లను మార్చినా ఫలితం లేకపోయింది. మంధాన, డియోల్ వీరకొట్టుడుకు డీలా పడిన ప్రత్యర్థి బౌలర్లు నిర్ణీత సమయంలోపు ఓవర్లు పూర్తి చేయలేకపోయారు. రెండు ఓవర్లు వెనకబడడంతో మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించింది ఐసీసీ.

**తిప్పేసిన శ్రీచరణి**

సొంతగడ్డపై ఆధిపత్యం చెలాయించాలనుకున్న ఇంగ్లండ్‌కు భారత జట్టు ఊహించని ఓటమిని కానుకగా ఇచ్చింది. రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ గాయపడడంతో సారథిగా వ్యవహరించిన స్మృతి మంధాన విధ్వంసక సెంచరీతో కదం తొక్కింది. పొట్టి ఫార్మాట్‌తో మొదటి శతకంతో మంధాన గర్జించగా.. హర్లీన్ డియోల్(43) మెరుపు బ్యాటింగ్‌తో భారత్ 5 వికెట్లు కోల్పోయి 210 పరుగుల భారీ స్కోర్ చేసింది. భారత బౌలర్ల ధాటికి ఛేదనలో ఆది నుంచి ఇంగ్లండ్ తడబడింది. తెలుగమ్మాయి శ్రీ చరణి(4-12) తిప్పేయడంతో వరుసగా వికెట్లు కోల్పోయిన ఆతిథ్య జట్టు 113కే ఆలౌటయ్యింది. కెప్టెన్ నాట్ సీవర్(66) అర్ధ సెంచరీతో పోరాడినా మిగతావాళ్లు పెవిలియన్‌కు క్యూ కట్టగా టీమిండియా 97 పరుగుల తేడాతో జయభేరి మోగించింది.

## బర్మింగ్‌హామ్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్

**శుభ్‌మాన్ గిల్ ను ఊరిస్తున్న రికార్డ్..!!**

శుభ్‌మాన్ గిల్ కెప్టెన్సీలో టీం ఇండియా ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో ఓడిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ సిరీస్ ఐదు మ్యాచ్‌ల సిరీస్, కాబట్ట తిరిగి పునరాగమనం చేసే అవకాశాన్ని తోసిపుచ్చలేము. జూలై 2 నుండి బర్మింగ్‌హామ్‌లో జరగనున్న రెండవ మ్యాచ్‌కు భారత జట్టు ఇప్పుడు సిద్ధమవుతోంది. అయితే ఈ రెండవ టెస్టులో శుభ్‌మాన్ గిల్‌కు చక్కటి అవకాశం ఉంది. ఒకవేళ అదే గనుక జరిగినట్లయితే...అతని పేరు చరిత్ర పుటల్లో నమోదు అవుతుంది. ఎందుకంటే భారత జట్టు ఇప్పటివరకు బర్మింగ్‌హామ్‌లో 8 టెస్ట్ మ్యాచ్‌లు ఆడింది. కానీ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. టీమ్ ఇండియా ఎనిమిది మ్యాచ్‌లలో ఏడు ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రా అయింది. భారత జట్టు 1967లో తొలిసారి బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ ఆడింది. అప్పటి నుండి చాలా మంది కెప్టెన్లు వచ్చారు..వెల్లారు. కానీ బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ గెలవాలనే కల నెరవేరలేదు. కానీ శుభ్‌మాన్ గిల్‌కు బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ గెలిచే అవకాశం ఉంది. బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ గెలిచిన మొదటి భారత కెప్టెన్‌గా రికార్డు క్రియేట్ చేయగలడా అనేది చూడాల్సిందే. బర్మింగ్‌హామ్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించిన ఆటగాళ్ల పేర్ల గురించి తెలుసుకుంటే.. అజిత్ వాడేకర్, ఎస్ వెంకటరాఘవన్, మన్సూర్ అలీ ఖాన్ పటౌడి, కపిల్ దేవ్, మహ్మద్ అజారుద్దీన్, ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రా ఉన్నారు. వీరందరూ ఒకే ఒక్క మ్యాచ్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించారు. కానీ ఒక విజయాన్ని కూడా నమోదు చేయలేకపోయారు. ఆగస్టు వరకు భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. కానీ తొలి మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత టీమ్ ఇండియా కాస్త వెనుకబడి ఉంది. రెండో మ్యాచ్‌లో టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో కొన్ని మార్పులు ఉంటాయి. జోఫ్రా ఆర్చర్ తిరిగి వస్తున్నట్లు ఇంగ్లాండ్ ప్రకటించింది. దాదాపు నాలుగు సంవత్సరాల తర్వాత అతను టెస్ట్ కోసం మైదానంలోకి దిగబోతున్నాడు. తొలి మ్యాచ్‌లో టీమ్ ఇండియా ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కఠినమైన పోరాటం జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# అఖండ 2 కోసం అదిరిపోయే ప్లాన్?



దసరా కానుకగా 'అఖండ 2: తాండవం'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ. ఆయన నటిస్తున్న తొలి పాన్ ఇండియా సినిమా ఇదే కావడం విశేషం. ఈ చిత్రానికి సంబంధించిన ఏ వార్త బయటకొచ్చినా అది క్షణాల్లో వైరల్ అయిపోతున్నది. దానికి కారణం ఈ సినిమాకున్న క్రేజే. త్వరలోనే దర్శకుడు బోయపాటి శ్రీను 'అఖండ 2' నెక్ట్స్ షెడ్యూల్‌ని ప్లాన్ చేశారట. ఈ షెడ్యూల్‌లో ఓ వైవిధ్యమైన పాటను కూడా ఆయన డిజైన్ చేశారట. ఈ పాట కోసమే ప్రత్యేకంగా ఓ స్టార్ హీరోయిన్‌ను రంగంలోకి దించనున్నారట బోయపాటి.ముందు ఈ పాటను ఆమెపై షూట్ చేసి, తర్వాత దానికి బాలయ్య అఘోరా పాత్ర షాట్స్‌ని యాడ్ చేయాలనేది బోయపాటి ప్లాన్. ఆడియన్స్‌కి రోమాంచితుల్ని చేసేలా ఈ పాట ఉంటుందని చిత్రబృందం చెబుతున్నది. మరి ఈ పాటలో నర్తించే కథానాయిక ఎవరో తెలియాల్సివుంది. ప్రగ్యా జైశ్వాల్, సంయుక్త మీనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో ఆది పినిశెట్టి విలన్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంగీతం: ఎస్.ఎస్.థమన్, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట, నిర్మాణం: 14రీల్స్ బ్యానర్.

## 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ జోరు..

**అన్నపూర్ణ స్టూడియోస్‌లో పవన్ కళ్యాణ్!**



టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' . గబ్బర్‌సింగ్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుంటడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాలకు విరామం ఇచ్చి సినిమాలను కంప్లీట్ చేస్తున్నాడు. ఇప్పటికే హరిహర వీరమల్లు, ఓజీ సినిమా షూటింగ్‌లను కంప్లీట్ చేసిన పవన్ ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్‌ని కూడా పూర్తి చేస్తున్నాడు. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి ప్రస్తుతం ఒక అప్‌డేట్ వైరలవుతుంది.

ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతున్నట్లు సమాచారం. పలు కీలక సన్నివేశాలను పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్నాడు హరీశ్ శంకర్. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ సరసన యువ నటి శ్రీలీల సందడి చేయనుంది. ఈ సినిమాకు దర్శకుడు దశరథ్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. సాక్షి వైద్య, అశుతోష్ రానా, గౌతమి, నాగ మహేష్, టెంపర్ వంశీ, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్ ఈ భారీ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.

## ఆ సినిమాతో మొదలు కానున్న రవితేజ మల్టీ ప్లెక్స్..

**ఫ్యాన్స్ వెయిటింగ్**

స్టార్ హీరోలు మల్టీప్లెక్స్ బిజినెస్‌లలోకి వస్తుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఏషియన్ సునీల్ టాలీవుడ్ హీరోలందరితోనూ మల్టీ ప్లెక్సులను కట్టించేస్తున్న నేపథ్యంలో ఆ థియేటర్స్‌కి గిరాకి బాగానే ఉంటుంది. ఏఎంబీతో ఏషియన్ -మహేష్ బాబు ప్రయాణం మొదలైంది. ఆ తరువాత బన్నీతో కలిసి ట్రిబుల్ ఏ థియేటర్ ఏర్పాటు చేశారు. ఈ థియేటర్‌లో కూడా సందడి బాగానే ఉంటుంది. ఇప్పుడు వెంకీమామ, రవితేజలు కూడా మల్టీప్లెక్సులను కట్టించేసుకుంటున్నా రు. ఇక విజయ్ దేవరకొండతో ఏవీడీ సినిమాస్ ను నిర్మించగా, దీనికి ప్రేక్షకులు బాగానే వస్తున్నారు.అయితే కొన్ని నెలల క్రితం మాస్ మహారాజా రవితేజతో కలిసి ఏసియన్ సంస్థ ఓ మల్టీప్లెక్స్ నిర్మాణాన్ని ప్రకటించింది. హైదరాబాద్ శివారు వనస్థలిపురం ప్రాంతంలో ఈ మల్టీప్లెక్స్ నిర్మాణం పూర్తి స్థాయిలో ముగింపు దశకు చేరుకుంది. ఇంటీరియర్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, జూలైలో ఈ మల్టీప్లెక్స్‌ను గ్రాండ్‌గా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# కన్నప్ప రెండో రోజు ఎంత కలెక్షన్స్ రాబట్టింది.. ఇంకా ఎంత రావాలి..!




మంచు విష్ణు, ప్రీతి ముకుందన్ జంటగా ముఖేష్ కుమార్ సింగ్ తెరకెక్కించిన చిత్రం కన్నప్ప. ఈ చిత్రంలో ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్, మోహన్ బాబు, బ్రహ్మానందం వంటి అగ్రనటులు కీలకపాత్రలు పోషించారు. స్టీఫెన్ దేవస్సి సంగీత సారథ్యం వహించగా.. షెల్డన్ చౌ సినిమాటోగ్రఫీ అందించారు. జూన్ 27న కన్నప్ప చిత్రం విడుదల కాగా, మూవీకి మంచి రెస్పాన్సే వచ్చింది. 'కన్నప్ప' మూవీపై ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు ప్రశంసల వర్షం కురిపించారు. తిన్నడిగా విష్ణు మంచు యాక్టింగ్ అదరగొట్టారని, రుద్రగా ప్రభాస్ జీవించేశారంటూ చెప్పుకొచ్చారు.

ఓ సినిమా నిజాయతీగా తీస్తే ప్రేక్షకులు ఎప్పుడు ఆదరిస్తారని చెప్పడానికి ఇదే ఉదాహరణ అని మంచు విష్ణు తాజాగా చెప్పుకొచ్చారు. ప్రభాస్ కారణంగానే తమ సినిమాకు భారీ ఓపెనింగ్స్ వచ్చాయని కూడా అన్నారు. అయితే 'కన్నప్ప' మొదటి రెండు రోజుల్లో బాక్సాఫీస్ వద్ద మంచి దూకుడు చూపించింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఫస్ట్ డే ప్రపంచవ్యాప్తంగా రూ.20 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు నమోదు చేసినట్టు సమాచారం. ఫస్ట్ డేతో పోలిస్తే, హిందీ వెర్షన్‌లో రెండో రోజు 40 శాతం పెరుగుదల కనిపించింది. ఇండియా లెవెల్‌లో తొలి రోజు కలెక్షన్ల వివరాలు ఇలా ఉన్నాయి. తెలుగు: రూ.8.25 కోట్లు, తమిళం: రూ.1.5 కోట్లు, హిందీ: రూ.65 లక్షలు, కన్నడ: రూ.10 లక్షలు, మలయాళం: రూ.20 లక్షలు.

అంటే మొత్తంగా ఇండియాలో తొలి రోజు రూ.9.35 కోట్ల నెట్ వసూలు చేసిన 'కన్నప్ప', రెండో రోజు మాత్రం కొద్దిగా తగ్గుదలతో రూ.7 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అన్నీ భాషల్లో కలిపి రెండో రోజు నెట్ కలెక్షన్ రూ.16.35 కోట్లుగా ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.వీకెండ్ ఎఫెక్ట్ నేపథ్యంలో ఆదివారం కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. కంటెంట్‌తో పాటు విజువల్స్, టెక్నికల్ స్టాండర్డ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయని అంటున్నారు. ఈ మూవీని దాదాపు వంద కోట్లతో రూపొందినట్టు సమాచారం. అంటే సినిమా రెండు వందల కోట్ల గ్రాస్ వసూలు చేస్తే నిర్మాతలు సేఫ్ అయినట్టే. మరి మూడు రోజుల్లో అరవై కోట్ల నుంచి డెబ్బై కోట్ల వరకు రాబట్టే ఛాన్స్ ఉంది. ఈ మూవీకి లాంగ్ రన్ ఉంటుంది. అది కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు.

# బిగ్ బాస్ నుండి మరో ప్రోమో విడుదల..

**మరో భారీ అప్‌డేట్‌తో అందరిని ఆశ్చర్యపరిచారు.**

**ఈ సారి హౌజ్‌లోకి సామాన్యులకి ఛాన్స్.. ఎలా అంటే?**



ఈ సారి హౌజ్‌లోకి సామాన్యులకి ఛాన్స్.. ఎలా అంటే? Bigg Boss 9 మరి కొద్ది రోజులలో తెలుగులో బిగ్ బాస్ సీజన్ 9 ప్రారంభం కానుంది. ఎప్పుడా ఎన్నడా అంటూ ఎదురు చూస్తున్న అభిమానులకి షోపై మరింత ఆసక్తి కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. మళ్లీ కింగ్ నాగార్జున హోస్ట్‌గా బాధ్యతలు చేపట్టనున్న ఈ షోకు సంబంధించిన ప్రోమో ఇప్పటికే ఒకటి విడుదల కాగా, తాజాగా నాగ్
%దీఅస్త్రస్త్ర దీశీంం% 9 ఎ మరి కొద్ది రోజులలో తెలుగులో బిగ్ బాస్ సీజన్ 9 ప్రారంభం కానుంది. ఎప్పుడా ఎన్నడా అంటూ ఎదురు చూస్తున్న అభిమానులకి షోపై మరింత ఆసక్తి కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. మళ్లీ కింగ్ నాగార్జున హోస్ట్‌గా బాధ్యతలు చేపట్టనున్న ఈ షోకు సంబంధించిన ప్రోమో ఇప్పటికే ఒకటి విడుదల కాగా, తాజాగా నాగ్ మరో భారీ అప్‌డేట్‌తో అందరిని ఆశ్చర్యపరిచారు. ఇప్పటివరకూ సెలబ్రిటీలు, టీవీ ఆర్టిస్టులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకే ఈ హౌస్‌లోకి ఎంట్రీ లభించేది. కానీ ఈ సారి మాత్రం బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. సాధారణ ప్రజలకు కూడా అవకాశం ఇవ్వబోతున్నట్టు షో నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు.

ఈ అవకాశాన్ని అందుకోవాలంటే bb9.jiostar.c o m వెబ్‌సైట్‌లో రిజిస్టర్ కావాలి. పేరుతో పాటు మొబైల్ నంబర్ వేరిఫై చేసిన తర్వాత, "మీరు బిగ్ బాస్ హౌస్‌లోకి ఎందుకు రావాలనుకుంటున్నారు?" అనే విషయాన్ని వీడియో రూపంలో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. షార్ట్‌లిస్ట్ అయిన వారికి సెలెక్షన్ ఛాన్స్ ఉంది. ఈ విషయంపై నాగార్జున మాట్లాడుతూ, "ఇప్పటివరకు మీరు బిగ్ బాస్‌ను ఎంతగా ప్రేమించారు! ఆ ప్రేమకి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలనిపించింది. ఈసారి సెలబ్రిటీలు మాత్రమే కాదు%ౌ% మీరు కూడా బిగ్ బాస్ హౌస్‌లోకి అడుగుపెట్టే ఛాన్స్ ఉంది. తలుపులు తెరచి మీ కోసం ఎదురు చూస్తున్నాయి%ౌ% రండి!" అంటూ వెల్లడించారు. ఆయన చెప్పిన ఈ మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ఇటీవల విడుదలైన ప్రోమోలో నాగార్జున మాట్లాడుతూ, "ఆటలో అలసిపోయినవారికి గెలుపు సాధ్యం కాదు. ఇది చదరంగం కాదు%ౌ% రణరంగం!" అంటూ బిగ్ బాస్ 9పై ఆసక్తి పెంచారు. గతంలో బాలకృష్ణ లేదంటే విజయ్ దేవరకొండ హోస్ట్ చేస్తారనే వార్తలు వచ్చినా, చివరికి నాగార్జునే మళ్లీ ఈ సీజన్‌ని హోస్ట్ చేయబోతున్నారు. ఈ సీజన్ కోసం ఇప్పటికే పలువురు టీవీ యాక్టర్లు, సినిమా స్టార్స్, పాపులర్ సోషల్ మీడియా ఫిగర్స్‌కు అవకాశం దక్కినట్టు తెలుస్తుంది. ఒప్పందాలు ఖరారైన తర్వాత అధికారిక లిస్టు రాబోతోందని తెలుస్తోంది. ఇప్పుడు సామాన్యులకు కూడా చోటు లభించబోతుండటంతో ఈ సీజన్ మరింత ఇంట్రెస్టింగ్‌గా సాగే సూచనలు కనిపిస్తున్నాయి.

## జూలై 4న తమ్ముడు విడుదల



టాలీవుడ్ నటుడు నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తమ్ముడు వకీల్ సాబ్ ఫేమ్ వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కన్నడ నటి సప్తమి గౌడ కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రాన్ని జూలై 4న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు మేకర్స్. ఇప్పటికే ట్రైలర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు ఏ సర్టిఫికెట్‌ను అందించింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ సినిమాలో లయ, స్వశిక, వర్ష బొల్లమ్మ, సౌరభ్ సచ్‌దేవా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీ వెంకటేశ్వర బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609